ANDHRA JYOTI, Vijayawada. Regd. No H 643

ఉదయం

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

సంపుటి 8 :: సంచిక 217 | విజయవాడ, ఫిబ్రవరి 8, 1968 గురువారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

| | పేపెంట్ ద్వారా రు. న.పై. | పోస్టుద్వారా రు. న.పై |
|---|---|---|
| ఒక మాసానికి | 3.75 | 4.25 |
| మూడు మాసాలకు | 11.25 | 12.75 |
| ఆరు మాసాలకు | 22.50 | 25.50 |
| సంవత్సరానికి | 45.00 | 50.00 |

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

అగ్నిని కనిపెట్టే యంత్రం

టోక్యో, ఫిబ్రవరి 1— 20 కిలోమీటర్ల దూరంలో అగ్నిప్రమాదం జరిగినా, అగ్ని ప్రజ్వరిల్లినా కనిపెట్టగల ఒక కొత్తయంత్రాన్ని ఇక్కడ నిర్మించారు. కొంచెం పొగవచ్చినా, అది ఎక్కడ ప్రారంభమైనదీ ఈ యంత్రం కనిపెట్టివేస్తుంది. దీని బరువు మూడు కిలోగ్రాముల కంటె తక్కువే వుంటుంది

# కృష్ణా, గోదావరి జలాల పంపిణీకి ట్రిబ్యునల్ నియామకం

## కేంద్రాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం కోరనున్నట్టు గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ ప్రకటన

విద్యార్థుల ఆందోళన

## విద్యా బోధన సక్రమంగా జరిగేందుకు చర్యలు

### రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి హైదరాబాద్ ఫిబ్రవరి 7 —

విద్యా విషయంలో ఎంతో నష్టం సంభవిస్తున్న విద్యార్థుల ఆందోళనలను అణచివేయడంలో ప్రభుత్వం నిస్సహాయమైనదని విద్యాశాఖకు చెందిన ఒక ప్రతినిధి నేడు వివరించారు

రాష్ట్రంలో విద్యాసంస్థలు సక్రమంగా నడిచేటందుకు ఎక్కువ కాయకష్టాలతో ఉత్తమ మార్గాన్ని ఎన్నుకోవలసిందని పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

అయితే, విద్యార్థుల ఆందోళనలను అణచడానికి గ్రీకు కొన్ని చర్యలేమిటో ఆయన వివరించలేకపోయారు

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో కొనసాగుతున్న విద్యార్థుల హింసా వ్యతిరేక ఆందోళనలు, తత్ఫలితంగా పెక్కుచోట్ల విద్యాసంస్థలు మూసివేతను ఆయన దృష్టికి కొనిరాగా "పరిస్థితి చాలవి మూసివేయాలి అనిపిస్తుంటే మూసివేయాలి" అని అయన చెప్పారు.

భాషా సమస్యపై తన ధోరణిని మార్చుకోవడం కేంద్రంపై ఒత్తిడి చేయడానికి ఈ ఆందోళన కొనసాగింపును ప్రభుత్వం అభిలషిస్తున్నదా అని ఒక విలేకరి ప్రశ్నించగా అయన "లేదు" అన్నారు.

అటువంటి అభిప్రాయం సరికాదని కూడా అయిన అన్నారు.

ఆందోళనలను రూపుమాపడానికి ప్రభుత్వం గైకొన్న చర్యలను గురించి స్పష్టమైన జవాబు చెప్పలేనిదిగా పలుపట్టగా, ఆయన ఆందోళనలను పరిమింప

మిగతా 3 వ పేజీలో)

## ఇండియాకు రష్యా విమానాల సప్లయి

### పాకిస్తాన్ రేడియో ఆరోపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 — ఇండియాకు రష్యా సూపర్ సోనిక్ విమానాలను పంపిణీ చేయడం ద్వారా పక్షపాతం చూపుతోంది అని ఇండియా పై పాకిస్తాన్ "అసమానత" ఏర్పడిందని పాకిస్తాన్ రేడియో ఆరోపించింది.

రష్యా ఇటీవల అధునాతనమైన విమానాలను సప్లయి చేయడంతో పాకిస్తాన్ భద్రతకు ప్రమాదం ఏర్పడిందని ఇస్లామాబాద్ లో పత్రికా వర్గాల ద్వారా వెల్లడించింది పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

## కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 7 — కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ శాఖ సహాయ మంత్రి కె. రఘురామయ్య ఫిబ్రవరి 9 నాడు నగరానికి వస్తారు అయన రేపు మద్రాసు వెళతారు

## తమ ప్రయోజనాలకు భంగకరంగా అన్య ప్రాంతాలలో కార్యక్రమాలు సాగుతున్నవట

బొంబాయి ఫిబ్రవరి 7—

మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ నేడు ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగంలో కృష్ణా గోదావరి నదీజలాల వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ, అన్ని రాష్ట్రాలకు న్యాయం చేకూరే విధంగా కొన్ని నిర్హేతుక సూత్రాల ప్రాతిపదికపై సమస్యకు సత్వర పరిష్కారాన్ని కనుగొనాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కోరినట్టు తెలియజేశారు.

గవర్నర్ డాక్టర్ చెరియన్ ఇంకా ఇలా అన్నారు:

అ ఒప్పందం అదిరినప్పుడే, ప్రస్తుత అసౌకర్యపరిస్థితులు మరుగుపడతాయి. దీర్ఘకాలిక ప్రాతిపదికపై తగినంత ముందుగా పనులు పూర్తవటానికి ఇరిగేషన్ పథకాలను సత్వరంగా అమలు పరచడానికి వీలుకలుగుతుంది.

"నదీజలాల న్యాయమైన అభివృద్ధిమైన పంపిణీ జరగనందువల్ల రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది.

ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చాము. అసౌకర్యమైన పరిస్థితిని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం సర్వధా ప్రయత్నిస్తున్నది. కాని ఈ ప్రయత్నాలు తగిన ఆదరణను పొందకపోవడం బాధాకరం.

"ఈ విషయమై రాష్ట్రాలమధ్య పాగిన చర్చలు ఇంతవరకు ఎట్టి సత్ఫలితాలను చేకూర్చలేక పోయాయి. అంతేకాకుండా, దేశంలోని కొన్ని ప్రాంతాలలో అసమానతలు పొందుతున్న కొన్ని కార్యక్రమాలు రాష్ట్రం న్యాయమైన హక్కులకు భంగకరమైనవిగా వున్నాయి అందువలన పరిస్థితి నానాటికి ఆందోళనకరంగా పరిణమిస్తున్నట్టు ప్రభుత్వం భావిస్తున్నది. ఈ సమస్యను శీఘ్రతరంగా సత్వరమే పరిష్కరించడానికి ట్రిబ్యునల్ ను నియమించ వలసిందిగా ప్రభుత్వం కోరనున్నది."

### సరిహద్దు సమస్య

మైసూరు తోగల సరిహద్దు వివాదాన్ని గురించి పేర్కొంటూ, మహారాష్ట్ర మాట్లాడే ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల భవితవ్యాన్ని నిర్ణయించడం పార్లమెంటు మాత్రమేకాక కేంద్ర ప్రభుత్వంకూడా న్యాయం చేకూర్చగలదని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విశ్వసిస్తున్నట్టు గవర్నర్ డాక్టర్ చెరియన్ తెలియజేశారు.

## ఎం. ఎల్. ఏ. తొలగింపు

బొంబాయి, ఫిబ్రవరి 7— మహారాష్ట్ర ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో నేడు గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ ప్రసంగించినప్పుడు ఎదేదో అంతరాయం కలిగించినందుకు అసెంబ్లీ రెమో క్రాటిక్ ఫ్రంట్ సభ్యుడు నాగి భోపేను సమావేశం నుంచి మార్షల్ చేత తొలగించారు.

పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు సంయుక్త సమావేశాన్ని బహిష్కరించారు.

డెమొక్రాటిక్ ఫ్రంటు సభ్యుడు నిరసించడం సంసేయడం మరొక విశేషం.

తన ప్రసంగాన్ని హిందీలో, మరాఠీలో లేదా మాతృభాషలో చేయాలని పట్టుపడుతూ అంతరాయం కలిగించగా, పలువురు వెళ్ళిపోవాలని శ్రీ భోపేను గవర్నర్ కోరారు.

శ్రీ భోపేను తనిఅభ్యర్థన దిక్కరించింది. ప్రసంగానికి ఎదేదో అంతరాయం కలిగిస్తుండగా సభ్యులు అయనను తొలగించాలని మార్షల్ కు గవర్నర్ ఆదేశించారు

## లోకంతీరు

"ఎమ్మె మానేశా మన్నారుగా? ఇవ్వాళ స్కూలుకు వెళ్ళలేదేం?"

"మేము మానేశాం. మా టీచర్లు ఎమ్మె చేస్తున్నారు!"

## తెలంగాణా ఎస్.జె.టి.ల కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 7— రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ఉద్యమంలో ప్రస్తుత పరిస్థితి పరిశీలించడానికి తెలంగాణా ఎస్.జె.టి.ల పంచాయం కార్యవర్గం పట్నే ఆదివారం నాడు వాగాడ్డు సాగర్ లో సమావేశమౌతుంది.

రిజిస్ట్రేషన్ వంటి తక్షణ సమస్యలపై తమ పై అధికారి తగు కార్యక్రమాన్ని రూపొందించడానికి పేరుమిషన్ సిఫారసులను గురించి చర్చించడానికి ఈ సమావేశం జరగనున్నది.

సమితి వాణిజ్య మహాసభ

## ఇండియా నుంచి పారిశ్రామిక వస్తువుల కొనుగోలు

### త్వరలో పెక్కు ఒప్పందాలపై సంతకాలు చేయగలమని రష్యా ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి, 7—

ఇండియా నుంచి పారిశ్రామిక వస్తువులను కొనుగోలుచేయడానికి ఉద్దేశించిన పెక్కు ఒప్పందాలపై కొద్ది రోజులలో సోవియెట్ యూనియన్ సంతకాలు చేస్తుంది

ఇక్కడ జరుగుతున్న సమితి వాణిజ్య, అభివృద్ధి ద్వితీయ మహాసభలో సోవియెట్ ప్రతినిధివర్గం నాయకుడు ఎన్. ఎస్. ఎలోలిచేవ్ ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఇండియా నుంచి తమ దేశం రైల్వే వ్యాగన్లను కొనుగోలు చేయాలనుకుంటోందని ఎలోలిచేవ్ చెప్పారు. ఇది భారతీయ రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీలకు తోడ్పడగలదని ఆయన పేర్కొన్నారు.

ఇండియా నుంచి మరింతగా పారిశ్రామిక వస్తువులను కొనుగోలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించి నిమిత్తం సోవియెట్ నిపుణులు ప్రస్తుతం ఇండియాలో వున్నారని ఆయన అన్నారు.

సోవియెట్ వ్యాపార కోటింగ్ ఇటీవల ఇండియా సందర్శించిన విషయాన్ని ప్రస్తావిస్తూ వాణిజ్య, ఆర్థికరంగాలలో సహకారానికి కొత్తమార్గాలను అన్వేషించే విషయమై ఒప్పందాన్ని జరుపుకొన్నదని ఎలోలిచేవ్ చెప్పారు.

వర్తమాన దేశాల నుంచి సోవియెట్ యూనియన్ వస్తువుల దిగుమతులను గణనీ

(మిగతా 3 వ పేజీలో)

## అరబ్, సోషలిస్టు దేశాల వాకౌట్

### ఇజ్రాయెల్ ప్రతినిధి ప్రసంగించడానికి నిరసనగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 — సమితి వాణిజ్యం అభివృద్ధి ద్వితీయ మహాసభ నుంచి అరబ్ సోషలిస్టు దేశాల ప్రతినిధులంతా నేడు వాకౌట్ చేశారు.

ఇజ్రాయెల్ ప్రతినిధి ప్రసంగించడం ప్రారంభించడంతోనే వారు వాకౌట్ చేశారు.

## నేడే చరణ్ సింగ్ రాజీనామా

లక్నో, ఫిబ్రవరి 7—

సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వ నాయకత్వానికి రేపు సాయంత్రం తాను రాజీనామా చేయగలనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు ప్రకటించారు.

తన రాజీనామాను రేపే గవర్నర్ కు సమర్పిస్తానని డాక్టరు ఆయన పత్రికా ప్రతినిధులకు వెల్లడించారు.

విద్యాసంస్థలకు, ప్రేక్షక సంఘాలకు, కళాపరిషత్తులకు
మా చిలుకామక!

ఆనాడు మా కోసమని "కంచుకోట"ను నిర్మించాడు నటరత్న
ఆ కంచుకోట రక్షణార్థమే ఈనాడు ఆంధ్రదేశమంతటా నిలువుదోపిడీ చేస్తున్నాడు పద్మశ్రీ.
నటరత్న తారకరాముని చిత్రాలు కోకొల్లలు. కాని పద్మశ్రీ తారకరాముని చిత్రాలలో
మొట్టమొదటి చిత్రం మా "నిలువుదోపిడీ"! అదే మా సంస్థకు గర్వకారణం.

ఈ చిత్రం, నిర్మాణంలో వుండగా అకస్మాత్తుగా సంభవించిన నీఅనారోగ్యకారణాలవల్ల
కూడా నా చిత్ర నిర్మాణం కుంటుపడకుండా నటరత్న శ్రీ తారకరామారావు, శ్రీ వక్కలగడ్డ అయ్యంగార్ల,
అండదండలతో మా రాధాకృష్ణ - శేషగిరి రావు గార్ల నిర్వహణలో తయారైన చిత్రం "నిలువుదోపిడీ"
అటు ఆంధ్ర ప్రేక్షక లోకాన్ని, యిటు మన్నులను ఆనందపరవశమెల్లి చేస్తూ దిగ్విజయయాత్ర
సాగిస్తున్న సంతోష సమయంలో నటరత్న "పద్మశ్రీ" బిరుదాంకితుడైన సందర్భంలోనూ యీ చిత్రంలో మీవల్ల మేము
పొందే స్ఫూర్తి ఫలాన్నుంచి కొంత మొత్తాన్ని (తిరిగి మీకోసం) కొన్ని విద్యాసంస్థలకు, ప్రేక్షక సంఘాలకు,
కళాపరిషత్తులకు కేటాయించాలని మా సంస్థ నిర్ణయించింది.

మేం చేసుకున్న యీ నిర్ణయ ప్రకారం యిక పైన మా సంస్థల తరఫున
నిర్మించబడే ప్రతి చిత్రం తొలూకూ లాభాలనుంచి ఏటేటా కొంత మొత్తాన్ని పై విధముగా మా సంస్థ
బహుకరిస్తుంది. ఈ మా నిర్ణయానికి మీ స్ఫూర్తిహేతు కారణం కాబట్టి మీ సహకారం మాకు ఎప్పుడూ అవసరం.

ఆదరణ మీది - ఆచరణ మాది. శలవ.
భవదీయుడు
విశ్వేశ్వరరావు.

విశ్వశాంతి పిక్చర్స్, మంజులా సినీ సిండికేట్, ధనంజయ మురళీకృష్ణా పిక్చర్స్.
మద్రాసు - 17.

1968 ఫిబ్రవరి 8 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మాఘ శుద్ధ నవమి
నవమి ఉ॥ 7.55 రోహిణి తె॥ 4.33
వర్జ్యం: రా॥ 7.43 నుంచి 9.29 వరకు

1968 ఫిబ్రవరి 9 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మాఘ శుద్ధ దశమి
దశమి: తె॥ 9.50 మృగశిర పూర్తి
వర్జ్యం: సా॥ 10.39 నుంచి 12.24 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

## హైకోర్టు తీర్పు

పశ్చిమ బెంగాల్‌లో ఘోష్ మంత్రివర్గం ఏర్పాటు రాజ్యాంగ బద్ధమేనని కలకత్తా హైకోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పు తర్వాత యునైటెడ్ ఫ్రంట్ తన ఆందోళనను విరమిస్తుందా?

ఫ్రంట్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం, పి. సి. ఘోష్ నాయకత్వాన కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం రాజ్యాంగ విరుద్ధమని యునైటెడ్ ఫ్రంట్ ఇన్నాళ్ళుగా వాదిస్తున్నది. గవర్నరుకు అట్టి అధికారాలు లేవని అది సవాలు చేస్తున్నది. గవర్నరు అధికారాలపై కోర్టుల అభిప్రాయాన్ని తెలుసుకోనందుకు కేంద్ర నాయకత్వాన్ని అది విమర్శిస్తున్నది. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ గవర్నరు కృత్యంపై ఒక ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఇది యునైటెడ్ ఫ్రంట్ సందేహాలను తీరుస్తుందా?

గవర్నర్ ధర్మను సవాలు చేస్తూ హైకోర్టుకు మూడు రిట్ పిటిషన్లు దాఖలైనాయి. వాటిని హైకోర్టు నిర్వ్యవధిగా త్రోసివేసింది. ఫ్రంట్ మంత్రివర్గం బర్తరఫ్ రాజ్యాంగ సమ్మతమా కాదా అనే విషయమై హైకోర్టు ఇదమిత్థంగా తన అభిప్రాయాన్ని వెల్లడించలేదని మాత్రం నిజమే. గవర్నరుకు అంగీకారమైనంత కాలమే మంత్రి వర్గం అధికారంలో వుంటుందా లేదా అనేది ప్రస్తుతపు రిట్ దరఖాస్తుల పరిధిలోనికి రాదని హైకోర్టు అభిప్రాయపడింది. ముఖ్యమైన అంశం ఘోష్ మంత్రివర్గం ఏర్పాటు సవ్యమా కాదా అని మాత్రమే. అది సవ్యమేనని హైకోర్టు తీర్పునిచ్చింది.

ఘోష్ మంత్రివర్గం ఏర్పాటు సవ్యమైనదేనంటే అంతకుముందు జరిగిన ఫ్రంట్ మంత్రివర్గం బర్తరఫ్ కూడా సవ్యమైనదేనని అర్థం చేసుకోవలసి వుంటుంది. అదివరకే ఒక చట్టసమ్మతమైన ప్రభుత్వం వుండగా మరొక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం న్యాయసమ్మతం కాజాలదు కదా? తన ఇష్టం వచ్చిన వారిని ముఖ్యమంత్రిగా గవర్నరు నియమించే అధికారాన్ని పరిమితం చేసే నిబంధన లేవీ రాజ్యాంగంలో లేవని హైకోర్టు ఖండితంగా చెప్పింది.

ఈ తీర్పుతో పశ్చిమ బెంగాల్‌లో రాజ్యాంగ విషయకంగా కొందరికి ఏర్పడిన సందేహాలు తీరిపోతున్నాయి. అంతేకాదు. క్రిందటివారి శాసన సభ సమావేశం జరిగినప్పుడు కొత్త ప్రభుత్వాన్ని గురించనని స్పీకరు రూలింగ్ ఇవ్వడంలోని ఉచితానుచితాలు కూడా పలచబడి అవుతున్నాయి.

హైకోర్టు తీర్పు తర్వాత పశ్చిమ బెంగాల్‌లో పరిణామాలు ఏ విధంగా వుంటాయో చూడవలసింది. త్వరలో శాసన సభ సమావేశం కానున్నది. ఘోష్ మంత్రివర్గం రాజ్యాంగ విరుద్ధమని కదా ఇదివరలో స్పీకరు శాసన సభను వాయిదా వేశారు? ఇప్పుడు అది రాజ్యాంగ సమ్మతమేనని న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత కూడా స్పీకరు తన పాత రూలింగ్‌కే కట్టుబడి వుంటారా?

ఇంతకంటె ముఖ్యమైన విషయం — శాసన సభ సమావేశానికి, దానిలో గవర్నరు ప్రసంగానికి అంతరాయం కలిగించడానికి యునైటెడ్ ఫ్రంట్‌లోని వామపక్షాలు ఆలోచిస్తున్నాయి ఈ ఆలోచనకు సాకుగా ఘోష్ మంత్రివర్గం ఏర్పాటు చట్ట విరుద్ధమన్న సంగతిని అవి పేర్కొంటున్నాయి. ఇప్పుడు హైకోర్టు వారి వాదాన్ని కొట్టివేసింది కనుక, యునైటెడ్ ఫ్రంట్ పార్టీలు శాసన సభ సమావేశంతో సహకరిస్తాయా? తమ బలాబలాలను న్యాయసమ్మతంగా పరీక్షించుకోనడానికి అంగీకరిస్తాయా?

## రాజ్యసభలో కాంగ్రెసు

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుల సంఖ్య ఈ ఏడాది తగ్గిపోనున్నది. మరి రెండేళ్ల తర్వాత ఇంకా తగ్గిపోతుంది ఇంకొక రెండేళ్ళ తర్వాత 1972లో జనరల్ ఎన్నికల ఫలితంగా కాంగ్రెసు బలం ఏ విధంగా వుంటుందో తెలియదు కనుక, అప్పటి పరిస్థితిని ఊహించడం అనవసరం. ఈ లోగా రాజ్యసభలో కాంగ్రెసు తగ్గిన బలంతోనే సరిపెట్టుకోవాలి.

ఇది సహజమే. రాజ్యసభలో రెండేళ్ళకొకసారి మూడవ వంతు సభ్యులు రిటైర్ అవుతారు. ఈసారి రిటైర్ అవుతున్న 76 మంది (ఎన్నికైన) సభ్యులలో 57 మంది కాంగ్రెసు వారు ఇంత మందీ తిరిగి ఎన్నిక కావడం కష్టమే.

కారణం తెలిసినదే. పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీ తన పూర్వపు బలాన్ని కోల్పోయింది. వాటిలో అధికమైనవి రాష్ట్రాలలో ఆయా శాసన సభలు ఎన్నుకునే శాసనసభ ప్రతినిధుల సంఖ్యలో కూడా కాంగ్రెసుపార్టీ అల్పసంఖ్యాబలం ప్రతిబింబించక తప్పదు.

నాల్గవ జనరల్ ఎన్నికల తర్వాత లోక సభ చేర్చేరు పార్టీలపట ప్రజాభిమానం ఎలా వుందో ప్రతిబింబించినట్టుగా రాజ్యసభ ప్రతిబింబించడం లేదని ఒక విమర్శ వున్నది. విడాలికి, రాజ్యసభలో కాంగ్రెసు ప్రస్తుత బలం అసహజమైనదే. ఇకపై దాని అసలు బలం క్రమంగా ప్రతిబింబితం కావడం ప్రారంభమవుతుంది.

దీనివల్ల కొన్ని లాభాలు లేకపోలేదు. కాంగ్రెసుకు విపరీతబలం వున్న రోజులలో సమావేశానికి ఎవరు హాజరైనా, ఎవరు కాకపోయినా పట్టించుకునే వారుండేవారు కాదు. ఎంత తక్కువ మంది హాజరైనా బిలులు వీగిపోతాయేమోనని భయం వుండేది కాదు ఇకపై అలా కాదు. పార్టీ విప్ చురుగా పని చేస్తుంది. కాంగ్రెసు ఓప్ మ్యాజిమే కాదు. అన్ని పార్టీల దీని.

ఇదివరలో హెచ్చు మంది కాంగ్రెసు వారై నప్పుడు మంత్రులు నిరపేక్షంగా వుండే వారని తీవ్ర విమర్శ వుండేది. సరిగా సమాధానాలిచ్చినా, ఇవ్వకపోయినా గట్టిగా నిలదీసి అడిగే వారుండేవారు కాదు. ఇకపై అలాకాదు. ప్రతిపక్ష సభ్యుల సంఖ్య హెచ్చుకావడంతో మంత్రులు కూడా జాగ్రత్తగా, హెచ్చరికగా వుండక తప్పదు. చర్చలు కూడా పూర్వంకంటె చురుగ్గా, అర్థవంతంగా సాగే అవకాశం వుంది.

## పేచీలేని పని

"జీనియస్" అంటే బీహారు ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండలే నే కోర్కొనాలి. ఇంతవరకు ఇండియాలోనే కాదు, ఏ దేశంలోను ఎవరు చేయని పని ఆయన చేశారు. తన పార్టీ సభ్యులందరిని ఆయన మంత్రులుగా తీసుకున్నారు.

పేచీలేని పని. శ్రీ మండల్ ఇకపై హాయిగా, గుండెలపై చేతులు వేసుకుని నిద్రపోవచ్చు. ఆయన కోపిత్‌దళ్ నుంచి ఒక్కపురుగైనా బయటికిపోదు.

ఇండియాలో ఇన్ని రాష్ట్రాలున్నాయి. శ్రీ మండల్‌కు తటిన అదృష్టోపాయం ఏ ముఖ్యమంత్రికీ ఎందుకు తటలేదో? కడచిన ఏడెనిమిది నెలలలోను వివిధ రాష్ట్రాలలో మంత్రి వర్గాలు తుపుతుప ఎందుకు రాలిపోయాయి? శాసన సభ్యులు పార్టీలు మారిపోవడం వల్లనే కాదా? వారు పార్టీలు మారిపోవడానికి కారణం మంత్రి పదవులు దొరకక పోవడమే కాదా?

ఇప్పుడు శ్రీమండల్ ఒక విధంగా యావద్భారతానికే మార్గదర్శి అయ్యారు. మంత్రి వర్గాన్ని ఏర్పరచ దలచుకున్న ఏ పార్టీ నాయకుడైనా తన పార్టీ సభ్యులందరికి మంత్రి పదవులివ్వాలి. రెండు వందల మంది సభ్యులుంటే రెండు వందల మందినీ క్యాబినెట్ మంత్రులుగానో, స్టేట్ మంత్రులుగానో, డిప్యూటీ మంత్రులుగానో తీసుకోవాలి. అప్పుడు మంత్రి వర్గాలు సుస్థిరంగా పది కాలాలపాటు పదిలంగా వుంటాయి.

## నేడు భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలకు

# సమర్థమైన నాయకత్వ లోపమే కారణం కదా?

నాల్గవ జనరల్ ఎన్నికలు కాంగ్రెసుపార్టీకి, దేశానికి విభ్రాంతి కలిగించాయి. అయితే అదే సమయంలో అవి అశలను కూడా కలిగించాయి.

స్వాతంత్ర్యం తర్వాత మొట్టమొదటిసారిగా కాంగ్రెసు గుత్తాధిపత్యం సడలిపోయింది. దాని స్థానంలో రాష్ట్రాలలో చిన్నచిన్న పార్టీల సంకీర్ణం తలయెత్తాయి. ఇవి ప్రభుత్వాలను స్థాపించాయి. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డమే మన ప్రజాస్వామ్యానికి ఆశాదీప భారతీయ ప్రజాస్వామ్యం కేవలం ఒక్క కాంగ్రెసుపార్టీపైనే ఆధారపడి జీవించే కాలమలో లేదని, ఆ పెద్ద పార్టీ తీర్పులు లేకపోయినా పని చేసే శక్తి మన దేశానికి వుందని అనుకునే కారణం పరిపాలన మరింత అధ్వాన్నం కావడమే కారణమన్న విషయాన్ని కాంగ్రెసునాయకులుగాని, కార్యకర్తలుగాని గుర్తించడంలేదు ఈ విధంగా తెలిపో తెలియకో కాంగ్రెసు నాయకులు తమ పార్టీకి, ప్రజాస్వామ్యానికి ముప్పుండు ఏర్పడినన్న ప్రమాదాలను గుర్తించడంలేదు.

కాంగ్రెసు త్వరగా పచ్చిన మైపోతున్నదని, దాన్ని కాపాడ్డానికి త్వరగా ఏదో చేయాలని జనరల్ ఎన్నికలు ముగిసిన నాలుగైదు నెలల వరకు అనిపించింది. కాంగ్రెసులో, ముఖ్యంగా కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో ప్రమక్షణం పాడుకొన్నారు అవసరమని ప్రతి కాంగ్రెసువాది అనట్లు భావించాడు. కేంద్రంలోను, పుర్నర్చోం రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలను పటిష్టం చేయాలని, ప్రజలతో కాంగ్రెసు సన్నిహిత సంబంధాలు పెట్టుకోవాలని ఏ పేరో ప్రణాళికలు సిద్ధమైనాయి. కాని, ఇప్పుడు ఆ ఆలోచన అన్నీ మటుమాయమైనాయి.

మన దేశ సమస్యల వైపు ఒక సారి పరికించి చూస్తే, ఒక్క కాంగ్రెసులోనే కాక మొత్తం దేశంలో సరైన నాయకత్వం లేనన్న భావనపడుతుంది. ఇది ఒక్క ఇండియాకే కాదు. ప్రపంచ మంతటిది ఇలాగే వుంది. నేడు ప్రపంచంలోని ఏదేశాన్ని చూసినా — అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, యూరోపియన్ దేశాలు, ఆఫ్రికా, ఆసియా ఎక్కడ చూసినా సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం వున్న నాయకత్వం కనిపించదు. ప్రపంచ సమస్యలను పరిష్కరించగలంతటి స్థాయి వీరికి లేదు ఇది ప్రపంచ మంతటికీ నాయకత్వ లోపం ఏర్పడిన దశ.

కాగా, నేడు దేశం ముందున్నది ఆహార, ఆర్థిక, భాషా సమస్యకాదు — నాయకత్వ లోపమే.

పిలానికి, ఈ సమస్యలు పెద్దలేమీ కాదు కొన్ని పరిస్థితులలో మనుషులే సమస్యలకంటె చాలా చిన్నవారుగా కనిపిస్తారు. ఒక సాధారణ వ్యక్తి అడులో వస్తున్నప్పుడు సింహం కనిపిస్తే, అది అతనికి బ్రహ్మాండమైన సమస్య. కాని, ఒక పేటగాడికి అడవిలో సింహం కనిపిస్తే అతనికి ఎంతో సంతోషం కలుగుతుంది. అందువల్ల, సమస్యలు పరిష్కరించలేకపోతే, మానవులు వాటికంటె చిన్నవారైపోతారు. పరిష్కరించగలిగితే సమస్యలే చిన్నవైపోతాయి. సమస్య లనేవి ఎప్పుడూ వుంటాయి. వాటిని మానవులు పరిష్కరిస్తూ పోవలసిందే. పాత సమస్యలు పరిష్కారమైతే కొత్తవి పుట్టుకొస్తాయి. ఒక ప్రత్యేక సమయంలో పుట్టుకొచ్చిన సమస్యలను పరిష్కరించగలిగిన సమర్థులైన, ధైర్యవంతులైన నాయకులు వుంటే మనం ఆ సమస్యల నుంచి రక్షించబడుతాయి.

సమస్యలను పరిష్కరించగలిగిన నాయకులే నేడు కాంగ్రెసుకు కావాలి. అంతేకాదు, సమస్యల నుంచి తప్పించుకోనేందుకు అవకాశం లేదు.

ఈ సందర్భంలో నేను కాంగ్రెసునే ఎందుకు పేర్కొంటున్నానంటే ప్రజలకు కావలసిన నాయకత్వాన్ని అదెప్పుడూ యిస్తూ వచ్చింది. మిగిలిన పార్టీలు చిన్న చిన్నవి. ఎప్పుడానికి దేశానికి తగిన నాయకత్వాన్ని చిన్న పార్టీలు సమకూర్చలేకపోతే, వాటిని క్షమించవచ్చు. దేశానికి సరైన నాయకత్వాన్ని ప్రసాదించడానికి వాటిని యిమడవచ్చు వంత వ్యవధిని తీసుకొనివ్వ ది. కాని, కాంగ్రెసు విషయంలో అలా కాదు. ఇతర పార్టీలు బలపడి నప్పుడు దేశానికి నాయకత్వాన్ని సమకూర్చవలసిన ప్రత్యేక బాధ్యత కాంగ్రెసుకు వుంది.

అందువల్ల, కాంగ్రెసు తాను చేసే విధానాన్నే కాక ప్రభుత్వాలు చేసే విధానాన్ని తీవ్రంగా పరిశీలించి, వాటిని అభివృద్ధి పరచాలి. లేకపోతే, మన దేశంలో ప్రజాస్వామ్యం భవిష్యత్తు అంధకార మందురుపే. తుదకు దేశ సమైక్యం కూడా దెబ్బతింటుంది.

శ్రీ

కమలసదనుల బజాజ్,
ఎం. పి.

# భారత సాహిత్య స్రష్టలు

"భారత సాహిత్య స్రష్టలు" అనే శీర్షికింద అతి ప్రాచీన భారత సాహిత్య అకాడెమీ కొత్త గ్రంథమాలను ప్రారంభించి, ఇప్పటికి ఆలుగురు వంపుటాలను ప్రచురించింది. వీటిలో మొట్టమొదటిది డాక్టర్ ప్రభాకర్ మాచ్వే రచన. మహారాష్ట్ర భాషలో నవకవితను ప్రారంభించిన కేశవసుత్ జీవితాన్ని, ఆయన సాహిత్య సేవను అది సమీక్ష చేస్తున్నది. దాన్ని ఇదివరలో "ఆంధ్రజ్యోతి" తన పాఠకులకు పరిచయం చేసింది.

ఈ గ్రంథమాలలో కొత్తగా మరి మూడు వంపుటాలు వెలువడినాయి వీటిలో మొదటిదిరాజా రామమోహన్‌రాయ్ సాహిత్య రంగంలో కొనసాగించిన కృషిని గురించి శ్రీ బ్రజేంద్రనాథ్ బెనర్జీ రచన రెండవది శ్రీ లక్ష్మీ నాథ్ బిరువాను గురించి శ్రీ హేమ బరువా రచన. మూడవది ఇలంగో అడిగళిను గురించి శ్రీ ఎమ్. వరదరాజన్ రచన.

ఇప్పటికి వెలువడిన ఈ నాలుగు వంపుటాలు చేస్తాను చూచినా, కేవలం అధ్యయనశీలుడే ఈ "భారత సాహిత్య స్రష్టలు" గ్రంథమాల పరిమితం కాకోవడం లేదని తెలుస్తుంది. అధ్యయనశీలురు పరిశీలకులు దీని స్థానం లభించబోతున్నది. ఇది సమంజసం కూడా ఏకారణానికి చెందిన వారైనా, సాహిత్య రంగంలో ఉదయులైన వారందరు మనకు పూజనీయులే.

జాదావు అర్థశతాబ్ది క్రితం లార్డ్ మోర్లే సంపాదకత్వాన "ఇంగ్లీషు మెన్ ఆఫ్ లెటర్స్" అనే గ్రంథమాల ప్రచురణ ప్రసిద్ధిని పొందింది. సాహిత్య అకాడెమీ కొత్త గ్రంథమాల ఆ పాతదాన్ని జ్ఞప్తికి తెస్తున్నది. సవ్యంగా, సమర్థంగా నిర్వహిస్తే, ఈ కొత్త గ్రంథమాలను ఆ పాతదానికి దక్కిన పేరు ప్రఖ్యాతులు సంపాదించవచ్చు.

* * *

మన సంస్కర్తగా, సంఘ సంస్కర్తగా రాజారామమోహన్‌రాయ్ ప్రఖ్యాతి లోకానికి తెలిసినంతగా సాహిత్యకారుడుగా తెలియదు. ఆయన బహుభాషాపండితుడు. ఇంగ్లీషు, పర్షియన్, బెంగాలీ భాషలలో ఆయన రచనలు చేశారు. అయితే, ఆయన ఇంగ్లీషు, పర్షియన్ రచనలలో సాహిత్యపు పలవలు తక్కువ. ఆయన బెంగాలీ రచనలు మాత్రం అజరామరమైనవి. దాని సాహిత్యానికి కొత్త వరవడులను వేశాయి. ఆయన కాలానికి ముందు బంధువులో తన్న గద్యం వుండేదే కాదు అదివరకగద్యం కాదు: సంస్కృత పదభూయిష్ఠమైన గద్యం: నిత్యజీవిత భాషకు అది కొన్ని యోజనాల దూరంలో వుండేది. పండితులకు తప్ప అది అర్థమయ్యేదికాదు. కనీసానికి దానిలో అందం తప్ప, అర్థాలు తప్ప: అర్థం వుండేదే కాదు. ఈ లోపమైన, ఈ కృతకమైన బంగగద్యం స్థానంలో రాజా రామ్ మోహన్‌రాయ్ సరళమైన, సజీవమైన గద్యాన్ని ప్రవేశపెట్టారు.

బంగభాషలో మొట్టమొదట గద్యరచన 1801 లో విదేశీయుల కోసం శ్రీరామ్ రామ్ బసు వ్రాశారు. 1802 లో శ్రీ మృత్యుంజయ విద్యాలంకార మరొక రచన గ్రంథాన్ని ప్రచురించారు. తెలుగులో మీం ప్రథమంగా వెలువడిన రచన గ్రంథాలలో ఇవి పాత్య గ్రంథాలుగా ఉద్దేశింపబడినవే. మన శ్రీ చిన్నయసూరి, మన శ్రీ కొక్కొండ వెంకటరత్నం పంతులు వ్రాసిన పాత్య గ్రంథాల వలె ఇవి కూడా కొరుకుడు పడని గ్రాంథిక భాషలో వున్నాయి. కృతక శైలిలో వున్నాయి. మన నిండుకు లిద్దరి తర్వాత శ్రీ వీరేశలింగం తెలుగులో సరళ రచనాన్ని రూపొందించినట్టు, రాజారామ మోహన్‌రాయ్ బంగభాషలో సరళ రచనాన్ని సృష్టించారు. రామమోహన్‌రాయ్ ఈ పేరను బంగ భాషకు చేసింది శ్రీ వీరేశలింగం పుట్టనైనా పుట్టక ముందే. వేదాంతాన్ని గురించి బంగభాషలో అయన వ్రాసిన మొట్ట మొదటి పత్రికలో 1815లో వెలువడింది.

రాజారామమోహన్‌రాయ్ తర్వాత ఈశ్వరచంద్ర విద్యాసాగర్ బంగ భాషకు గద్య రచనకు మరొకొన్ని మెరుగులు దిద్దడం జరిగింది. ఆయన సమీప బంధువు శ్రీ జంకిశోర్ చంద్రభట్టాచార్య. శ్రీ రవీంద్రనాథ్ ఠాగోర్ మరింతగా పురోగతిని సాధించారు.

మరి, సాంఘిక రంగాలతోపాటు సాహిత్య రంగంలో రాజారామమోహన్ రాయ్ కృషిని, దానిలో ఆయన సాధించిన విజయాలను శ్రీ బ్రజేంద్రనాథ్ ఠాగోర్ తన గ్రంథంలో తక్కువగా వివరించారు విషయ వివరణలోనే కాక, ఇంగ్లీషు శైలిలో కూడా ఆయన తన కళాకౌశలాన్ని ప్రదర్శించారు. దానికి విన్నదైనా, గుణానికి పెద్దది అయిన రచన.

* * *

శ్రీ బ్రజేంద్రనాథ్ ఠాగోర్ రచనకుంటి శ్రీ హేమ బరువా రచనవద్దకు వచ్చినప్పుడు మనకు కొంత ఆశాభంగం కలుగుతుంది. శ్రీ హేమబరువా ఇంగ్లీషు. అస్సామీస్ భాషలలో కొన్ని గ్రంథాలను ఇదివరలో ప్రచురించారు. ప్రజాదరణ విస్తృతంగా రాజకీయాలలో ఎవరికంటె ముందు అయిన ఇంగ్లీషు ప్రొఫెసరు కూడా, అయినా, ఇంగ్లీషు భాషపై ఆయనకు అధికారం తక్కువకావడం లక్ష్యాన్ని కలిగిస్తున్నది. కడకాదోంటలో వ్రాయబడిన ప్రయత్నం "రోరింగ్ సర్కర్సు" పోలిక ప్రయోగాలను అయిన వేయడం ఒక ఎదంగా శ్రీ లక్ష్మీనాథ్ బరువా పట్టనే అనిపిస్తారం.

శ్రీ లక్ష్మీనాథ్ కవి, కథకుడు, నవలా కారుడు. వ్యాస రచయిత. అస్సామీస్ భాషకు సంబంధించినంత వరకు అయిన ఒక యుగకర్త.

వ్యక్తిగా ఆయనకు రాజా రామమోహన్ అంతస్థు లేదు: నవలా కారుడుగా బంకిం చంద్ర ఛటర్జీకి అయిన ఉద్దేశకుడు: కవిగా శ్రీ రవీంద్రనాథ్ ఠాగోర్‌కు అయిన ఎంత మాత్రం దాలను. అయినా, ఒక విషయం పట్టంలో అస్సామీస్ భాషకు శ్రీ లక్ష్మీనాథ్ బరువా చేసిన సేవ ఇంతంత కాదు. అస్సామీస్ ఒక భాష కాదని. అది బంగభాషకు కేవలం ఒక అపభ్రంశమని బంగీయులు వాదిస్తున్న పట్టంలో అస్సామీస్ ఒక ప్రత్యేక భాషకు సాహిత్య గౌరవాన్ని సమకూర్చిన రచనలను చేసిన ఇద్దరు, ముగ్గురిలో అయ నొకరు.

* * *

నన్నయ, తిక్కన, ఎర్రనలు మన కవిత్రయం కాగా, ఇలంగో, తిరువల్లువార్, కంబన్‌లు తమిళులకు కవిత్రయం "వీరు మన కవిత్రయంకంటె చాలా ప్రాచీనులు.

మన కవిత్రయంలో తిక్కనకు పెక్కుమంది అగ్రస్థానం యిస్తారు ఇదే విధంగా తమిళ కవిత్రయంలో అగ్రస్థానం ఇలంగోకే. ఎవరు ప్రాచీన కవులలో ఇలంగోకు సాటిరాగలవారు లేరని శ్రీ సుబ్రహ్మణ్య భారతి ఉద్ఘాటించారు. ఇలంగో మహా పండితులైనా పండితులు కాక రసజ్ఞులకోసం వ్రాశారని ప్రొఫెసరి ఎ. ఎం. బసం ప్రస్తుతించారు

క్రీస్తుశకం రెండవ శతాబ్దికి చెందిన ఇలంగో వ్రాసిన "చిలపతికారం" ఒక మహా కావ్యం. అమర కావ్యం. ఇటీవల యూరోపియన్ భాషలలోకి అనువాదాల ద్వారా దాని ప్రఖ్యాతి దేశదేశాలకు విస్తరిస్తున్నది.

ఇలంగో జీవితాన్ని గురించి. అయన కాలాన్ని గురించి. ఆయన మహాకావ్యాన్ని గురించి. ఆ కావ్యం సొగసులను గురించి,

(మిగతా 4 వ పేజీలో)

రాజా రామమోహన్ రాయ్

లక్ష్మీనాథ్ బరువా

## పెత్తందారు

"ఎరువు ఉర్జా బరువుకు చేటు"

## శ్రీ నిజలింగప్ప కేరళ పర్యటన

### శ్రీ గోపాలన్ ఆరోపణకు కేంద్రమంత్రి ఖండన

కాలికట్, ఫిబ్రవరి 7 — కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ఇటీవల కేరళ పర్యటన జరపడంలో అంతర్యం యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గ పతనాన్ని సాధించడానికి అవలంబించవలసిన మార్గాలను అన్వేషించడమేనని అతివాది కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ చేసిన ఆరోపణ నిరాధారమైనదని కేంద్ర న్యాయమంత్రి శ్రీ పి. గోవిందమేనన్ ఖండించారు.

తాము మంత్రివర్గాన్ని పడగొటాలని అనుకొంటే ఇక్కడికి రావలసిన పని లేదని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చేయడానికి హైదరాబాద్ మహాసభలో కాంగ్రెసు కృతనిశ్చయమైనదనడం ఒట్టి కుతంత్రమని శ్రీ మేనన్ విలేకరులతో చెప్పారు.

దేశంలో బాధ్యతాయుతమైన ఎడంగా కాంగ్రెసు ఆ ప్రభుత్వాలు పని చేస్తున్న తీరును గురించి పరిశీలించింది. దానిలో కొన్ని ప్రభుత్వాలు పంత్రి పక్షంగా పని చేయకపోగా, మరికొన్ని కేంద్ర ప్రభుత్వంపై దాడికి సన్నద్ధమౌతున్నవని ఆయన అన్నారు.

ఈ ప్రభుత్వాలు పడుతున్న తీరును పరిశీలించినంత మాత్రాన వాటిని పడగొట్టడానికి కాంగ్రెసు ఎట్టాలని చూస్తున్నదని ఆరోపించడం అర్థంలేనిదని అయితే, ప్రజల యోగక్షేమాలను పరిరక్షించే బాధ్యత మాకు కాంగ్రెసు వమ్మరించబోదని శ్రీ మేనన్ స్వయం చేశారు.

## ఫిలం బ్యాలట్ ఫలితాలు

### ఉత్తమ నటుడు శ్రీ రామారావు; చిత్రం "పూలరంగడు"

విజయవాడ, ఫిబ్రవరి 7 — ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంవారు ఈ కింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన జనవరి 28 వతేదీన అడిగిన ఫిలిం బ్యాలట్‌లో ఈ కింది వారు 1967వ సంవత్సరానికి "ఉత్తములు" గా ఎన్నికైనారు.

ఉత్తమ చిత్రం — పూలరంగడు; ఉత్తమ దర్శకుడు: శ్రీ అడుర్తి సుబ్బారావు; ఉత్తమ సంగీత దర్శకుడు: శ్రీ ఎస్. రాజేశ్వరరావు; ఉత్తమ నటుడు: "పద్మశ్రీ" ఎన్. టి. రామారావు; ఉత్తమ నటి — శ్రీమతి జమున; ఉత్తమ సహాయనటుడు — శ్రీ కోడూరి; ఉత్తమ సహాయనటి — జానకి; ఉత్తమ హాస్యనటుడు — శ్రీ పద్మనాభం; ఉత్తమ రచయిత — శ్రీ డి. వి. నరసరాజు; ఉత్తమ బాలనటి — కుమారి సంధ్యారాణి; ఉత్తమ బాల నటుడు — మాస్టర్ సందమూరి హరికృష్ణ; ఉత్తమ కొత్త నటుడు — శ్రీ చంద్రమోహన్; ఉత్తమ కొత్త నటి — విజయనిర్మల; ప్రత్యేక బహుమతి — శ్రీ చంద్రశేఖర్

బ్యాలట్ విజేతలకు అసోసియేషన్ అభినందనలు. ఈ కృషిలో మాతో సహకరించిన డిటెక్టివ్ యజమానులకు, ప్రేక్షక మహాశయులకు, పత్రికాధిపతులకు, పిలిం ఎడిట్రస్లకు, ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ కార్యకర్తలకు ధన్యవాదాలు. బ్యాలట్ విజేతలకు మంగళగిరిలో ఏప్రిల్‌లో జరిగే మహాసభలో సన్మానం జరుగుతుంది."

## బస్సులు, లారీలపై పన్నుల విధానం

### త్వరలో రాష్ట్రాల రవాణా మంత్రుల పరిశీలన

మంగళూరు, ఫిబ్రవరి 7 — బస్సులు, లారీలపై పన్నుల సమస్యల గురించి తర్జనభర్జనకు పడ్డ ఏడుగురి రాష్ట్రాల రవాణా మంత్రుల సమావేశం జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం రవాణా, నౌకాయాన శాఖామంత్రి డాక్టర్ పి. శె. ఆర్. ఎ. రావు విన్నవించారు.

రోడ్డు పన్నుల పరిధిని పరిశీలించేందుకు ఏర్పాటుచేసిన ఏర్పాటులపైకూడా సమగ్రంగా తర్జనభర్జనలు జరగగలవని ఆయన అన్నారు.

ఈ సమావేశం నుంచి కొన్ని నిర్దిష్టమైన నిర్ణయాలు వెలువడగలవని ఆశిస్తున్నట్టు డాక్టరు రావు చెప్పారు.

## ఇందిరా గాంధి భువనేశ్వర్ రాక

భువనేశ్వర్, ఫిబ్రవరి 7 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రత్యేక విమానంలో పూరి బ్లెయిర్ నుంచి నేడిక్కడకు వచ్చారు.

ఆమెకు విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఏపి ఎస్. అన్సారీ, శ్రీమతి అన్సారీ, ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ప్రభృతులు స్వాగతం చెప్పారు

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. కపూర్ ఫిబ్రవరి అయిదవ తేదీన మాహెలో మాట్లాడుతూ అక్కడ వున్న జవహర్‌లాల్ నెహ్రూ హైస్కూల్‌ను జూనియర్ కాలేజీగా మార్చే విషయం పరిశీలనలో కలదని ప్రకటించినట్లు పెరిసిరి వార్త.

# గ్రామీణ విద్యుదీకరణకు సూతన త్రిసూత్ర పథకం

## విజయవాడ సమావేశంలో నిర్ణయం

### 1968-69 లో కొత్త పథకాల అమలుకు అవకాశాలు లేవట

విజయవాడ, ఫిబ్రవరి 7—

వచ్చే సంవత్సరం రాష్ట్రంలో కొత్తగా గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ పథకం చేపటడం సాధ్యపడదు. అయితే ప్రస్తుతం అమలులో వున్న పథకాలను మాత్రం పూర్తి చేయడం జరుగుతుంది.

ఈ విషయం నే డిక్కడ ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ సి. వి. నరసింహం వెల్లడించారు.

నే డిక్కడ కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షతన విద్యుచ్ఛక్తి బోర్డు అధికారుల, ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం అనేకరాలు శ్రీ కె. సి. మిశ్రాను కేంద్ర విద్యుచ్ఛక్తి పీఠపాయ దల రాజ్య కార్యదర్శి) కేంద్ర ప్రభుత్వం గ్రామీణ విద్యుచ్ఛక్తి రాజ్య దైర్యత కూడా వేటి సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులుగా కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు, కాసనసభ్యులు శ్రీవి. కూర్మయ్య, శ్రీ అప్పను మిల్లి మార్కండేయ, శ్రీ రేపాల అప్పి రామయ్య, శ్రీ మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. విశ్వనాథం పాల్గొనగా సభ్యులు శ్రీ ప్రసాద్, వంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ వి. ఆర్. కె. ఆర్. ప్రసాద్ ప్రభృతులు హాజరయ్యారు.

నేటి సమావేశంలో త్రిసూత్ర పథకాన్ని ఆమోదించారు.

విద్యుచ్ఛక్తి సప్లయిచేసే గ్రామాలలో గ్రామస్థులు నూటికి 15 వంతుల క్రమదానంద్వారా వ్యయాన్ని భరించవలసి వుంటుంది. వంతుపెట్టిన విద్యుచ్ఛక్తిని కనుక చేసినట్లయితే విద్యుచ్ఛక్తిబోర్డు రైతులు సమంగా వ్యయాన్ని భరించవలసి వుంటుంది.

వంతుపెట్టుకు విద్యుచ్ఛక్తిని కోరే రైతు ఖాతాపై 1400 రూపాయలు అప్పుగా బోర్డుకు యివ్వవలసి వుంటుంది తిరిగి ఈ అప్పును నూటికి ఆరు వడ్డీతో విద్యుచ్ఛక్తి బోర్డు రైతులకు అప్పుగా యివ్వనున్నారు చెల్లిస్తుంది.

కేంద్రపీఠపాలన విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రసంగిస్తూ ఆరు నెలవరకు రాష్ట్రంలో 200 మెగా వాట్స్ విద్యుచ్ఛక్తి కొరత వుందని అన్నారు.

అయితే శ్రీ కె. ఎల్. రావు, కొత్తగూడెం, నీలేపు పథకాల ద్వారా కొంత కొరత తీరగలదని, మరుగుజ్జు కూడా అదనంగా అవకాశం వుందని డాక్టర్ రావు అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణ రైతులు సహకరించాలని అయన విజ్ఞప్తి చేశారు.

## తెనాలిలో కిసాన సదస్సు

### ఆదార్యరంగా వివరణ

మచిలీపట్నం, ఫిబ్రవరి 7— ఆదివారం నుండి తెనాలిలో రెండు రోజుల పాటు కిసాన్ సదస్సు జరుగుతుందని స్వతంత్ర పార్టీ చైర్మన్ ఆదార్య ఎన్. జి. రంగా నే డిక్కడ వెల్లడించారు.

పదవులకు రాజీనామా చేసిన ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎస్. నింగ్ దేవ్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఆదార్య రంగా నేడు త్రివేంద్రపురం నుండి ఇక్కడకు వచ్చారు. ఆయన రాజకీయ పరిణామాలపై జరుపుతారు.

## ఇండియా వారంగ్రామిక వస్తువుల కొనుగోలు

(1 వ పేజీ తరువాయి)

యంగా పెరగగలదని ఆయన అన్నారు.

ఆర్డర్స్ ప్రణాళికను సవరించేవరకు పూర్తిగా బలపడనూ వస్త్రమాన దేశాలు మంచి దిగుమతులను పెంచాలని, ఆ దిగుమతులపై సుంకాలు తగ్గించేయాలని ఆయన సూచించారు.

వర్తమాన దేశాలు మంచి వస్తువుల కొనుగోలును పెంచాలన్న విధానాన్ని రష్యా కొనసాగించగలదని ఆయన స్పష్టం చేశారు.

అంతర్జాతీయ వస్తుపరిచయ ఒప్పందాలను చేసుకోవడం ద్వారాను, ద్వైపాక్షిక ఒప్పందాలకు తగు పద్ధతులు గైకొనడం ద్వారాను అంతర్జాతీయ వస్తు విక్రయ మార్కెట్లు స్థిరంగా వుండేటట్లు మార్చాలను కుంటున్నారు. ఇతర దేశాలకు సహకరించడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వున్నదని ఆయన ఉద్ఘాటించారు.

అంతర్జాతీయ వాణిజ్యం మామూలుగా జరిగేటట్లు చేయడానికి, అన్ని దేశాల ఆర్థికాభివృద్ధి తొడ్పడాలన్న ఆకాంక్షతో సోవియట్ యూనియన్ ఈ మహాసభకు హాజరైనదని సోలిదేవ్ వివరించారు.

సోవియట్ ప్రతినిధి తన ఉపన్యాసం ప్రారంభంలో ప్రపంచ వాణిజ్యంలో ఇండియా ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నదని ప్రశంసించారు.

## ఆందోళనలు అణచివేసే చర్యలు

(1 వ పేజీ తరువాయి)

నలందిగా ఇటీవల ముఖ్యమంత్రి ఉద్యోగులకు చేసిన విజ్ఞప్తి ప్రస్తావించారు.

మరికొన్ని ప్రశ్నలకు అయన సమాధానమిస్తూ "ప్రభుత్వం ఇంకా ఏమి చేయాలనుకుంటున్నారు" అని అన్నారు.

హిందీ వ్యతిరేకంగా దాదాపు 14 జిల్లాలలో దీర్ఘకాలంగా విద్యార్థుల ఆందోళన సాగుతున్నప్పటికీ అందోళన ఎన్నిమార్లు కాలేజీలను మూసివేసినప్పటికీ, ఎన్ని సార్లు మామూలుగా నడిచేస్తున్నది ఇంతకుముందు ప్రభుత్వానికి సమగ్ర సమాచారం తెలియకపోవడం ఆశ్చర్యకరమైన విషయం.

## విద్యా సంబంధనలను క్రోడీకరిస్తూ బిల్లు

విద్యా సంబంధనలను క్రోడీకరిస్తూ ప్రభుత్వం ఒక బిల్లును రూపొందిస్తున్నదని రాష్ట్రంలోని ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల వ్యవహారాలలో జోక్యం చేసుకోవడానికి ఉద్దేశించిన అధికారాన్ని ప్రభుత్వానికిస్తూ, ఆ బిల్లులో అవసరమైన సవరణలను చేర్చవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఇంతకాలంగా ఏ విధమైన చట్టపరమైన హక్కులు లేకనా, ఎయిడెడ్, ప్రయివేటు స్కూళ్ళ మేనేజ్‌మెంట్లు ప్రభుత్వాన్ని తమ పనులలో జోక్యం చేసుకొన్నప్పుడు వారించే చేస్తున్నాయి.

విద్యా సంబంధనలు కూడా త్వరలోనికి

## "ఆహార వాణిజ్య సంస్థద్వారా మిర్చి కొనుగోలు జరగాలి"

## లేనిచో సన్నకారు రైతులు నష్టపోతారని కేంద్రానికి శ్రీ దరఖాస్తు వీరయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 7—

ఆహార వాణిజ్య సంస్థ వెంటనే మిర్చి మార్కెట్‌లో ప్రవేశించనిపక్షంలో ఉత్పత్తి మొత్తం సన్నకారు రైతుల చేతి నుంచి మధ్య దళారీల హస్తగతమయ్యే ప్రమాదం కలదని గుంటూరు మిర్చి ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ దరఖాస్తు వీరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ వీరయ్య కేంద్ర ఆహార, వ్యవసాయ సహాయ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండేని కలుసుకొన్నారు.

మిర్చి మార్కెట్‌లోనికి ప్రవేశించాలని ఆహార వాణిజ్య సంస్థ మూత్రపాయంగా చేసిన నిర్ణయానికి తన కృతజ్ఞతలు వెల్లడిస్తూ శ్రీ వీరయ్య ఈ నిర్ణయాన్ని వెంటనే అమలు జరపవలసిన అత్యంతావశ్యకతను వివరించారు.

మిర్చికి కనీస ధర కుండాలని కూడా ఆయన చెప్పారు.

## శ్రీ కొత్త రఘురామయ్య వివరణ

కేంద్ర పెట్రోలియం, రసాయనికాల సహాయ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య కూడా ఈ సందర్భంలో శ్రీ షిండేని కలుసుకొన్నారు.

మిర్చి వాణిజ్యానికి సంబంధించిన విషయాలపై సత్వర నిర్ణయం గైకొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీరఘురామయ్య అప్పుడప్పుడు ఆహార వ్యవహారాల మంత్రిత్వ శాఖను కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లో మిర్చి ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను వారి దృష్టికి తీసుకువస్తూ వున్నారు.

త్వరలో ఒకనిర్ణయం గైకొనబడగలదని భావిస్తున్నారు.

## ప్రధానిపై "ఘెరావ్"

### బీహార్ హిందీవాదుల బెదరింపు

ధన్‌బాద్, ఫిబ్రవరి 6 — త్వరలో హిందిని జాతీయ భాషగా ఆమోదించక పోతే మేము ఢిల్లీ వెళ్ళి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి ఘెరావ్ చేస్తామో అని బీహారీ హిందీ సాహిత్య సమ్మేళనం చైర్మన్ శ్రీ రాందయాళ్ పాండే పిండ్రిపద్ద జరిగిన సభలో హెచ్చరించారు.

మార్చి నెలాఖరు లోపుగా బిహార్‌లో ప్రభుత్వ కార్యకలాపాలు పూర్తిగా హిందీలో నిర్వహించాలని ఆయన అన్నారు.

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి

### చరణ్‌సింగ్ కొనసాగించాలని రిపబ్లికన్‌పార్టీ భావన

బెంగుళూరు, ఫిబ్రవరి 7— రాష్ట్ర మధ్యంతర ఎన్నికల ఫలితాలనంతరం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ చరణ్‌సింగ్ వుండడానికి ఆమోదార్హ మముఖంగా వున్నదని ఉత్తరప్రదేశ్ ఎర్రకిమలాల ఉపముఖ్యమంత్రి శ్రీ సమీమ్ ఆలమ్ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వంలో రాజకీయ అవిశ్చిత ఎర్రిస్థితి దృష్ట్యా ఎక్కువ అభివృద్ధిని పొందించలేకపోయినదని అయన అన్నారు.

ప్రజల బాధలను తీర్చడానికి ప్రభుత్వం ఎంతో కొంత చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

## జనసంఘం నాయకుల వివరణ

లక్నో, ఫిబ్రవరి 7— నాయకత్వ సమస్యను ఎదిస్కరించడానికి సంయుక్త ప్రభుత్వ ఏర్పాటుకు సంయుక్త సమాజ్ పార్టీ సమ్మతి వచ్చినట్లు జనసంఘం నాయకులు శ్రీ ప్రకాశ్ నారాయణ్ తివారీ నిన్న ఇక్కడ ఎర్రకలంకారిలో మాట్లాడుతూ తమ తుది నిర్ణయాన్ని సమస్యను ఎదుర్కొనడానికి సరిపడ సమర్పించగలమని చెప్పారు.

నాయకత్వానికి ఎవరి పేరును గురించి ఇంకా పరిశీలన జరుపుతున్నట్లు శ్రీ తివారీ తెలియజేశారు.

తన రాజీనామాను అంగీకరించవలసిందిగా శ్రీ చరణ్‌సింగ్ పట్టుబడకపోవచ్చునని ఉపన్యాసంలో కొంతమంది అభిప్రాయపడుతున్నప్పటికీ అయన తెలియజేశారు.

అసమర్థులు లేనిచోట, ప్రభుత్వం ఎంచుకోలేక రూపొందుతున్నాయి కొందరున్న విద్యాసంస్థలకు కూడా విద్యాశాఖ కన్నుత్తి చూడడానికి వీలులేకుండావుంది.

ఈ బిల్లు కానక రూపొందినట్లయితే, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్ వల్ల తగు విధంగా వ్యవహరించడానికి విద్యాశాఖ కై నెత్తరేక అధికారం సంక్రమిస్తుంది.

నగరంలోను, కాశీపేటలోను గల కొన్ని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు తమ మేనేజ్‌మెంట్లు తమకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు అందోళన సాగిస్తున్నారు. కాగా, చట్టబద్ధమైన సంబంధనలు ఏవీ లేనందున ప్రభుత్వం జోక్యంచేసుకొనే అవకాశం లేకుండా వున్నది.

## తేనాలిలో కిసాన సదస్సు

### ఆదార్యరంగా వివరణ

మచిలీపట్నం, ఫిబ్రవరి 7— ఆదివారం నుండి తెనాలిలో రెండు రోజుల పాటు కిసాన్ సదస్సు జరుగుతుందని స్వతంత్ర పార్టీ చైర్మన్ ఆదార్య ఎన్. జి. రంగా నే డిక్కడ వెల్లడించారు.

పదవులకు రాజీనామా చేసిన ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎస్. నింగ్ దేవ్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఆదార్య రంగా నేడు త్రివేంద్రపురం నుండి ఇక్కడకు వచ్చారు. ఆయన రాజకీయ పరిణామాలపై జరుపుతారు.

## పదవ తరగతికి కామన్ పరీక్షలు

### వచ్చే మార్చి నుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7— మొత్తం రాష్ట్రంలో వచ్చే సంవత్సరం మార్చినుండి పదవ తరగతి విద్యార్థులకు కామన్ పరీక్షలు వుంటాయి.

ఈ విషయాన్ని నే డిక్కడ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విలేకరులకు తెల్పుతూ వచ్చే సంవత్సరం జూన్ నుండి జూనియర్ కాలేజీలు వచ్చే చేస్తాయన్నారు.

జూనియర్ కాలేజీలపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయవలసివున్నదని అయన అన్నారు.

అన్ని హంగులు గల మల్టీపర్పస్ హైయర్ సెకండరీ స్కూల్స్‌ను జూనియర్ కాలేజీలుగా మార్చవచ్చునని అయన సూచించారు.

## సోంపేట హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘం సమావేశం

సోంపేట, ఫిబ్రవరి 7— మొన్న స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో, పూర్వ విద్యార్థుల సంఘం 20 వ వార్షికోత్సవం శ్రీ శరత్‌చంద్ర పట్నాయక్ అధ్యక్షతన జరిగినది.

సెక్రటరీ శ్రీ గోడాకర్ల నివేదిక సమర్పిస్తూ హైస్కూలుకు అవసరాలు కొనేందుకు తమ సంఘం పూర్తి సహకారమిచ్చి తృప్తిపడుతుందని హామీ ఇచ్చారు.

శ్రీయుతులు బలాన పెంకట్రావు, జి. ప్రకాశరావు జి. నరసింహారావు కూడా సభలో ప్రసంగించారు.

డాక్టరు మల్లా పోలేశ్వరరావు బహుమతులు పంచారు

కొమరూపు జిల్లాలో బారిపేట పట్టణంలో 5 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 30 కుటుంబాలు బాడు నిరాశ్రయులైనట్లు గొహాటి వార్త.

## విశాఖలో ముగ్గురు విద్యార్థుల నిర్బంధం

### హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంలో

### మెడికల్ కాలేజీలో నిరవధికంగా సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, ఫిబ్రవరి 7—

హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంలో నిన్న సాయంత్రం ఇక్కడ ముగ్గురు ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులను అరెస్టుచేశారు.

ఆంధ్ర మెడికల్ కాలేజి విద్యార్థులు హిందీ వ్యతిరేకోద్యమంలో చేరారు. నిన్నటి నుంచి నిరవధికంగా సమ్మెను పాటించారు.

దాదాపు 250మంది మెడికల్ కాలేజి విద్యార్థులు ఎర్రగడ్డ ముఖ్య పరిపాలనా భవనం ఎదుట గుమిగూడి ఎర్రకలంకారిలో మాట్లాడుతూ తమ తుది నిర్ణయాన్ని సమస్యను ఎదుర్కొనడానికి సరిపడ సమర్పించగలమని చెప్పారు.

నాయకత్వానికి ఎవరి పేరును గురించి ఇంకా పరిశీలన జరుపుతున్నట్లు శ్రీ తివారీ తెలియజేశారు.

తన రాజీనామాను అంగీకరించవలసిందిగా శ్రీ చరణ్‌సింగ్ పట్టుబడకపోవచ్చునని ఉపన్యాసంలో కొంతమంది అభిప్రాయపడుతున్నప్పటికీ అయన తెలియజేశారు.

## ఎన్నికల యంత్రాంగంలో మార్పులు

### మాజీ ఎలెక్షన్ కమిషనర్ సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులకు సంబంధించిన అకౌంట్ విషయంలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేయవలెనని, దీనికిగాను మొత్తాన్ని పెంచవలసి అవసరమని మాజీ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం నేడు సూచించారు.

ఎన్నికల సందర్భంలో రాజకీయ పార్టీలు క్రమశిక్షణా నియమావళిని దుర్వినియోగం కొనకుండా అమలుజరపడం అవసరమని కూడా అయన అన్నారు.

ఈ విషయాలను అయన సమర్పించిన ఎన్నికల నివేదికలో ప్రస్తావించారు.

అసెంబ్లీ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారానికి ఒక్కొక్క అభ్యర్థికి మూడు కార్లు, పార్లమెంటు అభ్యర్థికి ఆరుకార్లకు మించి వినియోగించుకోవడానికి హక్కును ఇవ్వవచ్చునని అయన సూచించారు.

ఊరేగింపులు, పెద్ద పెద్ద బ్యానర్లు, మున్నగునవాటిని నిషేధించాలని. రోడ్ షోలు, ధర్నాలు, వీధులపై సమావేశాలు, రాత్రిపూట సమావేశాలు జరుగకుండా ఆంక్ష విధించాలని అయన సూచించారు.

తరంపై ప్రచారంకోసం కార్యకర్తల నియామకాన్ని నిషేధించాలని కూడా అయన సూచించారు.

## దామరమడుగులో గాలిలోకి కాల్పులు

### దౌర్జన్యానికిదిగిన గుంపును చెదరగొట్టడానికి పోలీసు చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 6 — శిస్తు వసూళ్ళ నిమిత్తం అధ్యక్షతన దాదాపు 200 మంది సమూహం గత రాత్రి ఇక్కడకు అరు మైళ్ళ దూరంలోగల దామరమడుగు గ్రామానికి వెళ్ళి స్థానిక రైతుల ఇండ్లపై రాళ్ళు రువ్వారు.

దామరమడుగులో ఏడు మాసాలుగా వ్యవసాయ కూలీల అందోళన నున్నది.

ఈ సమాచారం అందగానే పోలీసు సబ్ఇన్స్పెక్టర్ (కావూరు) పాయిద రిజర్వ్ దళంతో అక్కడకు వెళ్ళారు.

ఈ సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు మూడు రౌండ్లు గాలిలోనికి కాల్పారు.

దాదాపు 40 మందిని అరెస్టు చేశారు. పరిస్థితి అదుపులో వున్నట్లు చెప్పబడుతున్నది.

## మణిపూర్‌లో కాంగ్రెసు మంత్రివర్గం

### త్వరలో ఏర్పాటు

ఇంఫాల్, ఫిబ్రవరి 6— మణిపూర్ కాంగ్రెసు మంత్రివర్గం వచ్చే 12 వ తేదీలోపు ఏర్పడగలదని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంట్ శ్రీ ఆర్. కె. నిర్ చంద్రశేఖర్‌సింగ్ నేడు తెలిపారు.

శ్రీ సింగ్ నేడు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తదుపరి పత్రికలవారితో మాట్లాడుతూ రేపు కాంగ్రెసుపార్టీ కార్యవర్గం అత్యవసర సమావేశం జరగగలదని అన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీలో గవర్నరు ప్రసంగం

### బహిష్కరణకు ప్రతిపక్షం నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 6 — రేపు మహారాష్ట్ర అసెంబ్లీలో గవర్నరు ప్రసంగాన్ని బహిష్కరించాలని సంయుక్త మహారాష్ట్ర సమితి నేడు నిర్ణయించింది.

మహారాష్ట్ర మైసూరు సరిహద్దు వివాదాన్ని ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైనదనే కారణంతో ప్రతిపక్షం ఈ నిర్ణయం గైకొన్నది

## రష్యాచే ఉపగ్రహం ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 6— రష్యా నేడు మరొక ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

దానికి కాస్మోస్ 20 అని నామకరణం చేశారు.

## రాజ్యసభలో కాంగ్రెసు బలం

### ద్వైవార్షికపు ఎన్నికలలో కొంత తగ్గే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—వచ్చే ద్వైవార్షిక ఎన్నికలతో, రాజ్యసభలో కాంగ్రెసు బలం తగ్గిపోవచ్చునని భావిస్తున్నారు.

వచ్చే ఏప్రిల్‌లో పదవీ విరమణ చేయనున్న మొత్తం 80 మంది సభ్యులలో 55 మంది కాంగ్రెసు వారు వీరిలో మంత్రులు కూడా అయిగురు వున్నారు.

ఎన్నికలు సహజంగా మార్చి మూడవ వారంలో జరుగుతాయని భావిస్తున్నారు.

1967 ఎన్నికలలో కాంగ్రెసుకు ఎదురైన అనుభవాల దృష్ట్యా, 40 లేక 45 స్థానాలలో తంపెట్టి ఎక్కువ కాంగ్రెసు గెలుపొందగలదని పార్లమెంటు వర్గాలు భావించడం లేదు.

అయితే, మూడు రాష్ట్రాలలో కొత్తగా ఏర్పాటైన కొపిడర్, జనతాపార్టీ, పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంటులతో మిగిలిన ఓట్లను సంపాదించడం ద్వారా కొంతవరకు ఇబ్బందిని పెంచుకొనవచ్చు.

మధ్యంతరం ఎన్నికలు ముగిసే తరుణం హరియానాలో ద్వైవార్షిక ఎన్నికలు జరగవు

## పెక్కు వార్డుల బెడద

### ఎలెక్షన్ కమిషన్ సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— వార్డుల సంఖ్యను, ఇండిపెండెంట్ల సంఖ్యను తగ్గించడం అవసరమని వార్డుల పెంపుదల ఎన్నికలపై ఎలెక్షన్ కమిషన్ రూపొందించిన నివేదికలో సూచించడం జరిగింది.

పట్టణ వ్యక్తిని తమప్రతినిధిగా ఎన్నిక చేయడానికి ప్రజలకు ఈ తర్క దోహదకరమని ఆ నివేదికలో ఎత్తిచూపడం జరిగింది.

## ప్రెసిడెంట్ నాసర్‌కు టిటో హామీ

యిరో, ఫిబ్రవరి 6 — గత జూన్‌లో జరిగిన యుద్ధంలో ఆక్రమించుకొన్న ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ ఉపసంహరించు కొనాలన్న ప్రతిపాదనను యుగోస్లావియా పూర్తిగా బలపరచగలదని ప్రెసిడెంటు టిటో నేడు నాసర్‌కు హామీ ఇచ్చారు.

అయితే ఈ నేపథ్యం ఉపసంహరణ ఏలా జరగాలన్న విషయంపై టిటో ఎట్టి కొత్త ప్రతిపాదన చేయలేదని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నారు

## ఇండోనేషియాలో ఎరువుల ఉత్పత్తి పెరుగుదల

### గత రెండు నెలలలో గణనీయమైన అభివృద్ధిని సాధించినట్టు ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

దేశంలో ఎరువుల ఉత్పత్తి గత రెండు నెలలలో గణనీయంగా అభివృద్ధిచెందినట్టు ప్రభుత్వం వెలువరించిన ఒక ప్రకటనలో వివరించారు.

1967 వ సంవత్సరం నవంబర్‌లో 28 వేల టన్నుల మేరకు గల నైట్రోజన్ ఉత్పత్తి డిసెంబరునాటికి 37,300 టన్నులకు పెరిగింది. కాగా ఈ సంవత్సరం జనవరిలో దాని ఉత్పత్తి 39 800 టన్నులకు అయింది.

ఈ నెలలో 40 వేల టన్నులకు చేరవచ్చునని, ఈ మొత్తం ఇండోనేషియా ఏడాదిలో ఉత్పత్తిచేయలేదని తెలియజేశారు.

గొంబోర్‌పూర్ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభం కావడంతో, ఎరువుల ఉత్పత్తి మరింత అధికం కాగలదని భావించబడుతున్నది. గుజరాత్, పశ్చిమబెంగాల్ ఫ్యాక్టరీలు కూడా బాగా పనిచేస్తున్నాయి.

కాంపూర్ ఫ్యాక్టరీ కూడా త్వరలో ఉత్పత్తిని ప్రారంభించబడుతున్నది. ఈ సంవత్సరం అక్టోబరునాటికి గరిష్ఠ ఉత్పత్తి 4 కోట్ల దాదాపు 70 నుండి 80 శాతం వరకు సాధించడం సాధ్యం కలదు

గొంబోర్‌పూర్ ఫ్యాక్టరీలో ఉత్పత్తిప్రారంభంకావడంతో గరిష్ఠ ఉత్పత్తి 4 కోట్ల 8,47,00 టన్నులకు పెరిగింది.

## హైదరాబాదులో ప్రాథమిక ఉపాధ్యాయుల సభ

హైదరాబాద్, ఫిబ్రవరి 6—ఎనిమిదవ అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయుల మహాసభకు దాదాపు తొమ్మిది వేల మంది ప్రతినిధులు హాజరుకావచ్చు.

కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ శాఖా మంత్రి శ్రీ అశోక్ మెహతా మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు

మహాసభ కొఠారి కమిషన్ సిఫారసులను గురించి పరిశీలిస్తుందని అభ్యోదయ సంఘం అధ్యక్షులు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ వి. కె. నాయక్ నేడు తెలిపారు. మహాసభ పదవతేదీన జరుగుతుంది.

అంధ్రజ్యోతి ఫిబ్రవరి 8, గురువారం 3 వ పేజీ

పశ్చిమ బెంగాల్ రాజకీయాలు :

# మంత్రి వర్గంలోని కాంగ్రెసు సభ్యులతో పి. సి. ఘోష్ చర్చలు

కలకత్తా, ఫిబ్రవరి 6—

కాంగ్రెసు ప్రత్యర్థి కాసనసభ్యులలో పెక్కుమంది అధికార వర్గాన్ని కలుసుకొనడానికి ఢిల్లీ వెళ్ళిన దృష్ట్యా, ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నేడు మంత్రివర్గంలోని కొందరు కాంగ్రెసు సభ్యులతో సుదీర్ఘ చర్చలు జరిపారు.

కాంగ్రెసు కాసన సభ్యుడు శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ కూడా ఈ సంప్రతింపులలో పాల్గొన్నారు.

తర్వాత ఆర్థిక మంత్రి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు అయిన డాక్టర్ పి. సి. సుందరి ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎన్. దాసుగుప్తాను కలుసుకొన్నారు. శ్రీ దాసుగుప్తా కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు కూడా. డాక్టర్ సుందరి విస్తృత ప్రాతిపదికలతో మాట్లాడుతూ "కాంగ్రెసు పి. డి. ఎఫ్ మిశ్రమ ప్రభుత్వం కొనసాగుతున్నదని, ఇక ముందు కూడా కొనసాగగలదని చెప్పారు

ప్రభుత్వం మాటిమాటికి మారుతూ వుంటే రాష్ట్రంలో భద్రత వుండదని, ఆర్థిక వ్యవస్థ ఎచ్చిన్నమైనా, కాంగ్రెసు భద్రతలు లోపించగలవని అయన చెప్పారు

## శ్రీ అశోక్ ఘోష్ సస్పెన్షన్‌పై శ్రీ సాదిక్ అలీకి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— శ్రీ అశోక్ ఘోష్‌ను పి. సి. సి. నుంచి సస్పెండు చేయడానికి కారణాలను ఎన్నికలబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీకి వివరించింది.

రెండు నెలలలో శ్రీ ఘోష్‌పై పి.సి.సి. ఆరోపణలను రూపొందించగలదని పి.సి.సి. నాయకత్వ బృందం తెలిపినట్లు శ్రీ సాదిక్ అలీకి తెలియజేశారు.

అధిష్ఠాన వర్గానికి తన వాదనలను వివరించడానికి పి.సి.సి. ఢిల్లికి కొందరు కాంగ్రెసు నాయకులను పంపేది లేదని మాత్రం చెప్పలేదు.

శ్రీ ఘోష్ పంపిన దూతలను, అధిష్ఠాన వర్గం నాయకులకు మధ్య రేపు ఇక్కడ సంప్రతింపులు ప్రారంభం కాగలవని భావిస్తున్నారు.

## పశ్చిమ బెంగాల్ పరిణామాలు

### కేంద్ర న్యాయశాఖామంత్రి వివరణ

కాలికట్, ఫిబ్రవరి 6— వచ్చే 14వ తేదీన ఏర్పాటుచేసిన ఎన్నికబెంగాల్ అసెంబ్లీ సమావేశం "గందరగోళం"తో ముగిసిన ఎడంలో గైకొనవలసిన తర్వాతి కేంద్ర ప్రభుత్వం వారికి కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ వి గోవిందమేనన్ నేడు ఎత్తిచూపారు.

అసెంబ్లీ సమావేశంలో సంభవించిన పరిణామాలపైన, గవర్నరు వివేచనపైన కేంద్ర నిర్ణయం గైకొనవలసిన అయన అన్నారు.

రాష్ట్ర అసెంబ్లీలను "మూస్తే" యుద్ధానికి సిద్ధకరుగా రూపొందించడం ప్రజాస్వామ్య విరుద్ధమైన తర్క అని అయన శ్రీ జ్యోతి బసు ప్రకటనపై వ్యాఖ్యానించారు.

## అశోక్ ఘోష్ సమాధానంపై వ్యాఖ్యానించడానికి సుందర్ నిరాకరణ

కలకత్తా, ఫిబ్రవరి 6 — రాష్ట్ర కాంగ్రెసు ప్రత్యర్థివర్గం నాయకుడు శ్రీ అశోక్ ఘోష్ ఇంచిన సమాధానంపై ఏ విధమైన వ్యాఖ్య చేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, ఆర్థిక మంత్రి డాక్టర్ పి. సి. సుందర్ నేటి రాత్రి నిరాకరించారు.

శ్రీ ఘోష్ తన సమాధానంలో తనపై గైకొన్న తర్క "పూర్తిగా అసమంజసమైనదని, "న్యాయసహితమైన"దని పేర్కొన్నారు.

పి. సి. సి. కార్యవర్గం పార్లమెంటరీ నిధానాల సమావేశంలో శ్రీ ఘోష్ తీరును నిరసిస్తారని శ్రీ సుందర్ విలేకరులతో చెప్పారు.

## భాగల్పూర్ వద్ద ఊరేగింపుపై బాంబు ప్రయోగం

### పలుగురికి గాయాలు

భాగల్పూర్, ఫిబ్రవరి 6— వరస్వతి విగ్రహం ఊరేగింపు జరిపిన సందర్భంలో ఊరేగింపుపై ఇతికాలు విసరగా తీవ్రంగా గాయపడ్డారు.

ఇక్కడకు వాలగు మైళ్ళ దూరంలోని తంపుల ప్రాంతంలో మొన్న అదివారం నాడు ఈ సంఘటన జరిగింది.

ఈ సందర్భంలో పోలీసులు పలుగురికి అరెస్టుచేశారు. మూడు బాంబులను కూడా స్వాధీనపరచుకొన్నారు.

## ఉత్తర కొరియా ప్రకటనపై అమెరికా ఖండన

### తమ నావికుని మృతదేహాన్ని అప్పగించలేదట

సియోల్, ఫిబ్రవరి 6— ఉత్తరకొరియా స్వాధీన పరచుకొన్న అమెరికా గూఢచారి నౌక "పాట్లో"కు చెందిన సిబ్బందిలో మరణించిన సభ

# లావోస్ సరిహద్దులో అమెరికా స్థావరాలపై హనోయ్ సేనల దాడి

## మొట్టమొదటిసారిగా ఉత్తర వియత్నాంచే యుద్ధంలో భారీ టాంకుల వినియోగం

## సైగాన్ సమీప పట్టణంపై బి-52 విమాన దాడి

సైగాన్, ఫిబ్రవరి 7—

దక్షిణ వియత్నాం వాయవ్య ప్రాంతంలో లావోస్ సరిహద్దుకు రెండు మైళ్ళ దూరంలో అమెరికన్ సేనలపై ఉత్తరవియత్నాం సేనలు నేడు భారీ టాంకులతో పెద్దఎత్తున దాడి ప్రారంభించినవి.

ఈ పోరాటంలో ఉత్తర వియత్నాం భారీ టాంకులను ఉపయోగించడం ఇదే ప్రథమం.

లాంగ్‌వీ ప్రత్యేకదళాల గస్తీ కేంద్రం పై ఉత్తర వియత్నాం సేనలతో అమెరికా సైనికులు తమ బ్యారక్లనుంచి జీవన్మరణ పోరాటం జరుపుతున్నారు.

నేటి మధ్యాహ్నానికి తొమ్మిది పోర్టబుల్ టాంకులలోను అయిదింటిని అమెరికా సేనలు పూర్తిగా ధ్వంసం చేసినవని, అయినా పోరాటం ఇంకా కొనసాగుతున్నదని అమెరికా ప్రతినిధి చెప్పారు.

లావోస్ భూభాగమంచు ఈ టాంకులు వచ్చినట్లు. వీటిని మొదటగా శత్రువు దళాలు కూడా కలవలసి ఆయన చెప్పారు.

### వియత్నాంలో అమెరికా, దాపిమిత్ర రాజ్యాల సిబ్బంది

దక్షిణ వియత్నాంలో ఇప్పుడు జరుగుతున్న పోరాటంలో గెరిల్లాలు 90 వేల మంది శత్రు సైనికులను హతమార్చినట్లు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడు వెల్లడించింది.

జనవరి 29 నుంచి ఫిబ్రవరి నాలుగవ తేదీ వరకు జరిగిన పోరాటంలో 1500 మంది శత్రు సైనికులను, నాలు వేలకు పైగా సైనిక శకటాలను ధ్వంసంచేసినట్లు తన ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నది.

వియత్నాంలో గెరిల్లాలు నంద తమ్రాల ప్రధాన కార్యాలయంపై దాడిచేసినట్లు ఆ ప్రకటనలో వివరించారు.

## బోన్‌బోవాపై అమెరికన్ బాంబుల దాడి

సైగాన్, ఫిబ్రవరి 7—సైగాన్‌కు 15 మైళ్ళ దూరంలోగల బోన్‌బోవా రాష్ట్రంపై అమెరికా 52 బాంబర్ విమానాలు నిన్న రాత్రి బాంబుల వేశాయి.

బాంబు దాడులకు సైగాన్‌లోని భవనాలు దద్దరిల్లినవి.

సైగాన్ శివారులకు మోర్టార్ కాల్పులు కూడా జరపబడినవి. అయితే, మోర్టార్లను గెరిల్లాలు ఉపయోగించినది లేక ప్రభుత్వ సేనలు ఉపయోగించినది తెలియలేదు.

### అమెరికన్ యుద్ధనౌక దగ్ధం

ఉత్తర వియత్నాం ప్రాంతీయ జలాలలోకి వచ్చిన ఒక అమెరికన్ యుద్ధ నౌకకు గత అదివారంనాడు ఉత్తర వియత్నాం పాయుధ దళాలు నిప్పు పెట్టినట్లు మాస్కో వెల్లడించింది.

ఈ సంఘటన క్వాంగ్‌బిన్ రాష్ట్ర తీరంలో జరిగింది

### సైగాన్ వీధులలో పోరాటం

సైగాన్ నగర మధ్యభాగంలో బ్యాంకులు తెరవలేదు. కాని ముఖ్యమైన ప్రాంతాలలో ప్రభుత్వ దళాలకు, వియత్నాంగ్ గెరిల్లాలకు మధ్య పోరాటం కొనసాగుతూనే వున్నది.

చోలోన్‌లోని అస్పత్రి సమీపంలో పెక్కు ఇళ్ళు పరకోవ్వబడినవి. మంటలను ఆర్పడం అసాధ్యమయినవి. మంటలను చుట్టుకున్న సమీపాన ఫిబ్రవరి అరవ తేదీ ఉదయం గూఢచర్యయిన్ ఇంజన్ పట్టాలను తప్పిపోగా, మంగళూరు, కాలి ఇటల మధ్య రైళ్ళ రాకపోకలు కొన్ని గంటలపాటు నిలిచిపోయాయి.

## అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం

### ముసాయిదాకు రుమేనియా అభ్యంతరం

జెనీవా ఫిబ్రవరి 7— అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందానికి అమెరికా-సోవియట్ యూనియన్లు సమర్పించిన ముసాయిదాకు రుమేనియా నిన్న అభ్యంతరం తెలియజేసింది.

17రాష్ట్రాల నిరాయుధీకరణ 382వ సమావేశంలో రుమేనియా ప్రతినిధి నికోలే ఎలాస్కో ప్రసంగిస్తూ అణ్వస్త్ర రహిత దేశాల రక్షణకు ఇందులో తగిన హామీ లేదని సమర్థించారు.

కలిపిస్తున్న నిరాయుధీకరణ చర్యలు గైకొనవలసిందిగా అణ్వస్త్ర దేశాలపై ఎట్టి అంక్ష ఈ ముసాయిదాలో లేదనికూడా ఆయన ఫిర్యాదు చేశారు.

అణ్వస్త్ర ఎగుమతులకు ఈ ముసాయిదాలో చెప్పినవి దాని వివరణతో కూడినవని ఆయన అన్నారు

రుమేనియా అభ్యంతరాలను దృష్టిలో వుంచుకొని పెక్కు అలీన దేశాలు కూడా ఈ ముసాయిదాకు అభ్యంతరం చెప్పవచ్చునని భయపడుతున్నారు.

## కెనెడీ హత్యకేసు: కే ఎల్. షా విచారణ తిరిగి వాయిదా

న్యూఓర్లీన్స్, ఫిబ్రవరి 7— ప్రెసిడెంట్ కెనెడీ హత్యకు సంబంధించి జరిపాదన్న ఆరోపణపై క్లే ఎల్. షాపై న్యాయవిచారణను తిరిగి నిన్న వాయిదా వేశారు.

అయన న్యాయవాదులు విచారణస్థలాన్ని మార్చాలన్న విజ్ఞప్తిని పురస్కరించుకొని దీన్ని వాయిదా వేయడం జరిగింది.

న్యూఓర్లీన్స్ వ్యాపారి అయిన క్లే ఎల్ షాపై ఎనిమిది 13 వ తేదీన ప్రారంభం కావలసి వున్నది. అయన వయస్సు 55 సంవత్సరాలు

## ఉత్తర కొరియాతో అమెరికా చర్చల పట్ల సియోల్ ఆగ్రహం

సియోల్, ఫిబ్రవరి 7—

గూఢచారి నౌక "పాబ్లో" సంక్షోభంపై పాన్‌మున్‌జామ్‌లో అమెరికా సాగిస్తున్న చర్చలపట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ నిన్న దక్షిణకొరియా నేషనల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఉత్తర కొరియాతో జరుగుతున్న చర్చల నుంచి దక్షిణ కొరియాను మినహాయించడంతో వాషింగ్టన్‌కు, సియోల్‌కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీ నిన్న తన కోపోద్రేగాలను వెల్లడించడంతో అవి మరింతగా పెరిగాయాయి.

ఉత్తర కొరియా కవ్వింపు చర్యలను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టు దురాక్రమణ మంచి దేశం పరిరక్షణకు స్వశక్తితో సమర్థమైన చర్యలు గైకొనడానికి వీలుగా అమెరికా-కొరియన్ రక్షణ సంధిని సవరించాలని ప్రెసిడెంట్ పార్క్‌చుంగ్ హీ ప్రభుత్వాన్ని తీర్మానం ఆదేశించింది.

ఉత్తర కొరియన్ నౌకా దళం ఇటీవల చేసిన దాడి "పాబ్లో" సంఘటన కంటె తీవ్రతరమైనదని కూడా తీర్మానం హెచ్చరించింది.

ఉత్తర కొరియా కవ్వింపు చర్యలు కొనసాగిన పక్షంలో, అవసరమైతే ఏక ఎత్తుగా ఆత్మరక్షణ చర్యలు తీసికొనాలని కూడా ప్రభుత్వాన్ని తీర్మానం కోరింది.

### పాన్‌మున్‌జామ్ చర్చలు

సియోల్ ఫిబ్రవరి 7— నిన్న పాన్‌మున్‌జామ్‌లో అమెరికా, ఉత్తర కొరియాల మధ్య నాల్గవ ఘట్టం రహస్య సంభాషణలు కొనసాగినట్లు ఇక్కడ తెలియవచ్చింది.

నిన్న సాయంత్రం జరిగిన సమావేశంలో అవరణయోగ్యమైన కార్యక్రమాన్ని గురించి సంప్రతింపులు జరిపినట్లు డాంగ్ రేడియో కేంద్రం వెల్లడించింది.

"వాబో" సిబ్బంది విడుదలకు సూచించిన కార్యక్రమంపై అటియు ఎజెండా అంగీకారం కుదిరినట్లు రేడియో ప్రకటించింది.

ఈ కార్యక్రమం ప్రకారం ముందుగా మృతుడైన ఉద్యోగి భౌతికదేహాన్ని, తర్వాత గాయపడిన సిబ్బందిని, చివరకు అందరివారిగా మిగిలిన నలుగురిని అమెరికాకు అప్పగించవలసి వుంటుంది.

సియోల్ నుంచి, వాషింగ్టన్ నుంచి అధికార ప్రకటనలు జారీఅయినప్పటికీ, మృతుడైన ఉద్యోగి భౌతికదేహాన్ని ఇంకనూ అప్పగించడం జరిగినట్లు రేడియో పునరుద్ఘాటించింది.

## అండమాన్ దీవిలో ఓడరేవు నిర్మాణం

### ప్రధానిచే శంకుస్థాపన

పోర్ట్‌బ్లెయిర్, ఫిబ్రవరి 7—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం అండమాన్ దీవులలో ఆదు కొండల దూపాయల ఖర్చుతో నిర్మించే మధ్య ఓడరేవుకు శంకుస్థాపన చేశారు.

ఈ రేవులో నౌకలు వాణిజ్య నౌకలు, నౌకాదళానికి చెందిన నౌకలు ఆగవచ్చు.

అమె నేడు భారతీయ విమాన కాలుడు గిడ్డంగి తైలము కూడా నందర్శించారు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఈ దీవిని జపాన్ వారు ఆక్రమించుకొన్నప్పుడు ఈ జైలులో వారు భారతీయులను ధ్వంసంచేశారు. ధ్వంసంకాకుండా మిగిలిపోయిన భాగాన్ని జిల్లా జైలుగా వినియోగిస్తున్నారు.

మిగతా భాగాలను అస్పత్రిగా మార్చారు.

## తాల్చెర్‌లో ప్రధానికి ఘనస్వాగతం

కాల్చెర్, (ఒరిస్సా) ఫిబ్రవరి 7—భువనేశ్వర్ నుంచి హెలికాప్టర్‌లో ఇక్కడకు వచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ఘనస్వాగతం లభించింది.

ఈసాయంత్రం తల్చర్ విద్యుత్కేంద్రానికి అమె ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీమతి ఇందిరాగాంధి హెలికాప్టర్ దిగగానే అమెకు ఒరిస్సా ఉపముఖ్యమంత్రి శ్రీ పద్మచరణ్ హరిచందన్, ఎద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ సురేంద్రనాథ్ ఏట్నాయక్‌లు స్వాగతం చెప్పారు.

శ్రీమతి గాంధితో వారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌దేవ్, గవర్నరు డాక్టర్ ఎస్.ఎస్. అన్సారి, కేంద్ర రేడియో సమాచారశాఖ ఉపమంత్రిణి శ్రీమతి నందిని శతపతి ప్రభృతులు కూడా వచ్చారు.

## పరోక్ బిహార్ మంత్రి ప్రమాణ స్వీకారం

పాట్నా, ఫిబ్రవరి 7 — బీహార్ ప్రభుత్వంలో సహాయ మంత్రిగా శ్రీ దేవీలాల్ నేటి ఉదయం రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

గవర్నర్ శ్రీ విశ్వనాథ కసుంగో ఉదయం 11 గంటలకు శ్రీ దేవీలాల్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈయనతో కేబినెట్ మంత్రుల సంఖ్య 34 కు పెరిగింది.

మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడానికి నేడు మరి నలుగురు ప్రముఖులు కూడా ఉత్సవానికి హాజరు కావలసివున్నది, కాని వారు ఎందుచేతనో ఉత్సవంలో పాల్గొనలేదు. ఆ నలుగురి పేర్లు ఇవి: శ్రీ సతీశ్ రాజ్, ఈయు సహాయ మంత్రి, దాసన్ పోంగ్రాయి, ముర్లీధర్ దాస్, సురాజ్ నారాయణ శర్మ, వీరు ఉపమంత్రులు.

## "ఆసియాలో సుస్థిర శాంతికి అమెరికా సేనలు అవసరం"

### ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి ప్రకటన

కౌలాలంపూర్ ఫిబ్రవరి 7 —

ఆసియాలో సుస్థిరత, భద్రత కాపాడడానికి అక్కడ అమెరికన్ సేనలు వుండడం అవసరమని తాము విశ్వసిస్తున్నటు ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పాల్ హాస్‌లక్ నిన్న ఇక్కడ చెప్పారు.

రక్షణ విషయమై ఆస్ట్రేలియా నాయకులతో చర్చలు జరిపిన తర్వాత ఎత్తికం వారితో మాట్లాడుతూ అయిదు దేశాల ఆర్థిక సంస్థలో ఆస్ట్రేలియా మినహాయింపు వుండబోదని అయన అన్నారు.

ఈ ప్రాంతం భద్రతను ఆగ్నేయాసియా దేశాలు బాధ్యత వహించాలని అయన చెప్పారు

ఈ ప్రాంతం రక్షణకు, భద్రతకు సహాయపడే ఏ సంస్థతోనైనా ఆస్ట్రేలియా సహకరించగలదని హాస్‌లక్ చెప్పారు.

ఆస్ట్రేలియా భవిష్యత్తు, ఆసియా భవిష్యత్తుతో ముడిపడివున్నదన్న పాతవిధానాన్ని ఆస్ట్రేలియా విదేశాంగ విధానాన్ని రూపొందించడం జరిగినదని అయన అన్నారు

ఆసియాను భవిష్యత్తులో రక్షణ కూటంగా రూపొందించాలన్న అభిప్రాయాన్ని వివరిస్తూ దాన్ని మరింతగా పరిపక్వం చేయడం అయిదు దేశాల-బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేసియా, సింగపూర్ బాధ్యత అని అయన అన్నాడు

ప్రాంతీయ సహకారంలో భాగంగా విరాళాలను అయిదు రాష్ట్రాల శిఖరాగ్రసభ తర్వాత నిర్ణయించుకొన వలసి వుంటుందని అయన అన్నారు.

ఇండోనేసియా నాయకులను కలుసుకొనడానికి తాను ఆకర్షితుడవుతున్నట్టు అయన చెప్పారు.

ఆసియాలో అమెరికన్ సేనలు వుండాలని తాను చేసిన ప్రకటనను పురస్కరించుకొని ప్రపంచ శాంతికి అమెరికా ఎంతగానో కృషి చేసినదని, అమెరికా సేనలు లేకుండా ఆసియాలో సుస్థిర శాంతి సాధ్యపడదు అయన చెప్పారు.

సియాటోను గురించి ప్రస్తావిస్తూ ఎత్తికం మైన ఎత్తికములలో ఆస్ట్రేలియా సైనిక కూటంలో చేరిందని, సియాటోకంటె ఉత్తమమైన ప్రాంతీయ సంస్థ ఏర్పడితే ఆస్ట్రేలియా దానిలో చేరగలదని హాస్‌లక్ నొక్కిచెప్పారు.

## దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్‌ల పరిస్థితి

### దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నటు యూనప స్వత్వాల కమిషన్ వెల్లడి

న్యూయార్క్, ఫిబ్రవరి 7—దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయుల పాలనలో వున్న మూడు దేశాలలోను ఆఫ్రికన్‌లు దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్నారని మానవ స్వత్వాల కమిషన్ నిన్న తన నివేదికలో తెలియజేసింది.

దక్షిణాఫ్రికా, నైజీరియా ఆఫ్రికా, రొడీషియాలలో వివక్షతలపై ప్రొఫెసర్ గంజి (ఇరాన్) రూపొందించిన నివేదికలో ఈ విషయం స్పష్టమైంది.

ఈ దేశాలలో యూరోపియన్‌లు మాత్రమే పూర్తి హక్కులను అనుభవిస్తున్నారని అయన అన్నారు.

అయిదు భాగాలుగా ప్రచురించిన అనివేదికలో "శ్వేతజాతీయులు కాని వారి పట్ల దారుణంగా ప్రవర్తించడం"పై అయన తన అభిప్రాయం వెల్లడించారు.

ఇండోనేసియా నాయకులను కలుసుకొనడానికి తాను ఆకర్షితుడవుతున్నట్టు అయన చెప్పారు.

ఆసియాలో అమెరికన్ సేనలు వుండాలని తాను చేసిన ప్రకటనను పురస్కరించుకొని ప్రపంచ శాంతికి అమెరికా ఎంతగానో కృషి చేసినదని, అమెరికా సేనలు లేకుండా ఆసియాలో సుస్థిర శాంతి సాధ్యపడదు అయన చెప్పారు.

సియాటోను గురించి ప్రస్తావిస్తూ ఎత్తికం మైన ఎత్తికములలో ఆస్ట్రేలియా సైనిక కూటంలో చేరిందని, సియాటోకంటె ఉత్తమమైన ప్రాంతీయ సంస్థ ఏర్పడితే ఆస్ట్రేలియా దానిలో చేరగలదని హాస్‌లక్ నొక్కిచెప్పారు.

## దొంగ రవాణా వస్తువుల పట్టివేత

బొంబాయి, ఫిబ్రవరి 7— మహారాష్ట్ర అనిశి నిరోధక శాఖ బొంబాయిలోను, ఇక్కడకు సమీపంలోని ఉరాన్‌లోను మోటారు బందర్ లను, కన్నడాంగిబంగారాన్ని, చేతి గడియారాలను, ఇతర విలువ వస్తువులను స్వాధీనం చేసుకొన్నారు.

ఈ పంపత్సరం ఇంతవరకు ఇంత పెద్ద మొత్తంలో దొంగ రవాణా చేస్తున్న వస్తువులను ఎక్కడా కనలేదట. ఈ వస్తువులన్నింటి విలువ 62 లక్షల రూపాయలట

## రాష్ట్రంలో హిందీ వ్యతిరేకాందోళన

(వ పేజీ తరువాయి)

పాలకూరాలని ప్రకటించారు. కళాశాల విద్యార్థులు రెండవ తేదీ నుంచి హిందీ వ్యతిరేక కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తున్నారు

### సామర్లకోట

పెద్దాపురం, ఫిబ్రవరి 7 — సామర్లకోటలో నిజిల్లా పరిషత్తు పాఠశాలల్లో పాఠక మాధ్యమిక పాఠశాలల, పురపాలక సంఘం ఉన్నత పాఠశాల విద్యార్థులు నిన్న కూడ తమ తరగతులకు హాజరుకాలేదు హిందీ వ్యతిరేక నినాదాలుచేస్తూ వారు ఊరేగింపు జరిపి ప్రధానంగా తమ్మగ్రహాలకు వెళ్ళారు

### జగ్గయ్యపేట

జగ్గయ్యపేట ఫిబ్రవరి 7— స్థానిక జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూలు విద్యార్థులు హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా నినాదాలిస్తూ మొన్న ఊరేగారు. హిందీ చిత్రం వారి నిరసనను చించివేశారు మ్యాట్నీ షో హిందీ చిత్రాన్ని విద్యార్థుల కోర్కె మేరకు రద్దు చేయడం యజమాని అంగీకరించారు

### గుంటూరు సంస్కృతి కళాశాల వార్షికోత్సవం

గుంటూరు ఫిబ్రవరి 7— డాక్టరు కొలవలి సుబ్బరామయ్య సంస్కృత కళాశాల దశమ వార్షికోత్సవం మొన్న జరిగినది సభాధ్యక్షులు శ్రీ విద్యా శంకర భారతీస్వామి సంస్కృత భాషా ప్రాశస్త్యాన్ని ప్రచారం చేయాలని వివరించారు.

తొలుత కళాశాల పాలకవర్గం కార్యదర్శి శ్రీ వడ్డముడి గోపాలకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వేదుల సత్యనారాయణ కళాశాల నివేదికను సమర్పిస్తూ పాఠశాలకు భవనాలను, వసతి గృహాలను సమకూర్చి పెడవలసిన ప్రాముఖ్యాన్ని, పాలకవర్గాన్ని కోరారు.

విద్యార్థి పరిషత్తు నివేదికను చిరంజీవి కె ఎస్ ప్రసాదశాస్త్రి చదివారు శ్రీయుతులు జమ్ముల మదిక మాదవరామశర్మ, ఆకెళ్ళ అచ్యుతానందశాస్త్రి, డాక్టరు యస్వీ జోగారావు, జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ పేరూరి నాగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

అయా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రవి ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. ఎస్. ధన్ బహుమతి ప్రదానం కావించారు.

రాత్రి విద్యార్థులు "భువన విజయం", "అభిజ్ఞాన శాకుంతలం", "ప్రజాసంకల్పియం" అనే నాటకాలు ప్రదర్శనలు జరిపారు.

కామరూప్ జిల్లాలో బారీ పేట పట్టణంలో 6 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 30 కుటుంబాల వారు నిరాశ్రయులైనట్లు గౌహతి వార్త.

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పరిశీలన

### నేడే ముఖ్యమంత్రిచే విద్యాశాఖ అధికారుల సమావేశం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 7 —

నెల రోజులకుపైగా ఆందోళన చేస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను గురించి చర్చించడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు ఇక్కడ విద్యాశాఖాధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

వి ఇ కోర్సుకు సాయం తరగతులను నడపాలని కోరుతూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు.

విద్యార్థి ప్రతినిధులు పలుసార్లు అధికారులను కలుసుకున్నా, జనవరి 28వ తేదీ నుంచి వెంకటేశ్వరమ్మ ఎదురుగా నిరాహార దీక్ష జరుపుతున్నా ప్రభుత్వం ఈ విషయమై ఎట్టి నిర్ణయం గైకొన్నట్టు కానరావడం లేదు

ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రెండు లక్షల రూపాయల సహాయంతో యూనివర్సిటీ వారు సాయం తరగతులను నడుపుతున్నారని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

వచ్చే ఏడాదికి ఈ గ్రాంటు నిలిపివేసే నందువల్ల, సాయం తరగతులను నిలిపివేయాలని సంకల్పించి, ఈ మేరకు నిర్ణయం గైకొనడం జరిగిందని అయన చెప్పారు.

## కొల్లాపురంలో రాణి శ్రీమతి ఇందిరాదేవి మృతి

కొల్లాపురం, ఫిబ్రవరి 7— కొల్లాపురం సంస్థానాధీశ్వరులు రాజా జగన్నాథరావు పతి మణి ఇందిరాదేవి గత నెల 28వ తేదీన మృతి చెందారు.

శ్రీమతి ఇందిరాదేవి పండితులను, కవులను, సంగీత కళాకారులను పోషించారు.

వీరికి ఒక పుత్రుడు, ఒక పుత్రిక వున్నారు.

శ్రీమతి ఇందిరాదేవి కొల్లాపురం సంస్థానంలో ఉన్నత పాఠశాలను, వైద్యశాలను నిర్మించారు. వీటి నడుపాయాలకు ఇనాయిలను ప్రవేశపెట్టారు

రాణి ఇందిరాదేవి మరణ వార్త విని కొల్లాపురం ప్రజలు సానుభావం వెలిబుచ్చారు.

## పశ్చిమ ఆసియా సంక్షోభం

### టిటో మధ్యవర్తిగా తాము అంగీకరించబోమని ఇజ్రాయెల్ ప్రకటన

జెరూసలెం, ఫిబ్రవరి 7— ప్రస్తుతం అరబ్ దేశాలకు ప్రెసిడెంట్ టిటోతో పశ్చిమ ఆసియా సమస్య మధ్యవర్తిగా వ్యవహరించే అవకాశాలు లేవని ఇజ్రాయెల్ నిన్న స్పష్టం చేసింది.

అరబ్-ఇజ్రాయెల్ వివాదంలో యుగోస్లావియా దృక్పథం ఎక్కువగా కూడినదని విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

ప్రెసిడెంట్‌ను టిటో మధ్యవర్తిగా తాము అంగీకరించకపోవడం అయిన చెప్పా శాంతిస్థాపనకు టిటో ఎట్టి ప్రతిపాదన చేసినాఅది శాంతి స్థాపనకు ప్రయోజనకారి కాకపోవచ్చని అయన అన్నారు.

## కెనెడీ హత్యకేసు: క్లే ఎల్. షా విచారణ తిరిగి వాయిదా

న్యూఓర్లీన్స్, ఫిబ్రవరి 7— ప్రెసిడెంట్ కెనెడీ హత్యకు కుట్ర జరిపాడన్న ఆరోపణపై క్లే ఎల్. షాపై న్యాయవిచారణను తిరిగి నిన్న వాయిదా వేశారు.

అయన న్యాయవాదులు విచారణస్థలాన్ని మార్చాలన్న విజ్ఞప్తిని పురస్కరించుకొని దీన్ని వాయిదా వేయడం జరిగింది.

న్యూఓర్లీన్స్ వ్యాపారి అయిన క్లే ఎల్ షాపై ఎనిమిది 13 వ తేదీన ప్రారంభం కావలసి వున్నది. అయన వయస్సు 55 సంవత్సరాలు

## సర్వేలో పాఠశాలలలో భోజన పథకం

### స్కూల్స్ నిర్వహణలో భాగంగా వుండాలని కేంద్ర మంత్రి సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల నిర్వహణలో అంతర్భాగంగా చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ నేడు సూచించారు.

జాతీయ స్కూల్ ఆరోగ్య మండలి అయిదవ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ మధ్యాహ్న భోజన పథకం ప్రత్యేక సర్వీసుగా వుండరాదని అయన అన్నారు.

1961 జనాభా లెక్కలనుబట్టి ఒకటి నుంచి నాలు సంవత్సరాల వయస్సుగల పిల్లలు 660 లక్షలమంది. అయిదునుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలు 1220 లక్షలమంది కలవని. ఈవారు వారి సంఖ్య ఇంకా పెరిగి వుండవచ్చునని అయన అన్నారు.

గ్రామీణ ప్రాంతం ఆర్థిక సమస్యలతో పండివున్నదని, సరియైన సౌకర్యాలు లేవని డాక్టరు చంద్రశేఖర్ చెప్పారు.

బాలబాలికలకు తగిన విద్యా సౌకర్యాలు లేవని కూడా అయన చెప్పారు.

కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ పి గోవిందమేనన్ ఫిబ్రవరి అరవ తేదీన మాట్లాడుతూ, దేశంలో కృషిచేసిన పక్షంలో ఆహారధాన్యాల కొరతను తొలగించడం సాధ్యమన్న విశ్వాసాన్ని వ్యక్తంచేసినట్టు త్రివేంద్రం వార్త.

## పశ్చిమ బెంగాల్‌లో ఫ్రంట్ భావి కార్యక్రమం

### 13 వ తేదీన నిర్ణయించ గలరట

కలకత్తా, ఫిబ్రవరి 7—పశ్చిమ బెంగాల్ ఉభయ వామ సంయుక్త సమావేశం 14 వ తేదీన ప్రారంభమైనప్పటికి అవలంబించవలసిన పద్ధతులను గురించి చర్చించడానికి యనై ఐదు ప్రధాన కూటమివర్గాల సమావేశం 13 వ తేదీన జరుగుతుందని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఫ్రంట్ ప్రతినిధి ఒకరు పత్రికావారితో మాట్లాడుతూ అవి ఫ్లీ, కౌన్సిల్, పార్లమెంటు సమావేశాలకు హాజరు కావడానికి ఏర్పాటు ఆందోళన సందర్భంలో అరెస్టు అయిన ఎం ఎల్ ఎల్, ఎం. ఎల్. ఏలు, పార్లమెంటు సభ్యులు బెయిల్ పై విడుదల కావాలని కన్న జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

రెండు రాజకీయ పక్షాలమధ్య తీవ్ర సంఘర్షణ జరిగిన 24పరిగణాలలో ఏ పార్టీ పోరాడి పందర్శించడానికి శ్రీ అజయ్ ముఖర్జీ నాయకత్వంఎదో ఒక ప్రతినిధివర్గం పర్యటిస్తున్నట్లు అయన చెప్పారు. ఫ్రంట్ ప్రతినిధి ఒకరు పత్రికావారితో మాట్లాడుతూ అవి ఫ్లీ, కౌన్సిల్, పార్లమెంటు సమావేశాలకు హాజరు కావడానికి ఏర్పాటు ఆందోళన సందర్భంలో అరెస్టు అయిన ఎం ఎల్ ఎల్, ఎం. ఎల్. ఏలు, పార్లమెంటు సభ్యులు బెయిల్ పై విడుదల కావాలని కన్న జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

రెండు రాజకీయ పక్షాలమధ్య తీవ్ర సంఘర్షణ జరిగిన 24పరిగణాలలో ఏ పార్టీ పోరాడి పందర్శించడానికి శ్రీ అజయ్ ముఖర్జీ నాయకత్వంఎదో ఒక ప్రతినిధివర్గం పర్యటిస్తున్నట్లు అయన చెప్పారు. ఫ్రంట్ ప్రతినిధి వారి పర్యటనలో ఒకరు మరణించారు. మరి 12 మంది గాయపడినారు.

### కలకత్తాలో ఫ్రంట్ నాయకుల అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 7— పశ్చిమ బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ కార్మిక విభాగంగా పని చేస్తున్న పశ్చిమ సంగ్రామసమితికాయింట్ కన్వీనర్ శ్రీ తిన్ ఉక్కపర్తి (ఎం. ఎల్. ఎం. ఆర్. ఎస్. పి.) నేటి తెల్లవారుజామున కలకత్తాలో అయన గృహంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద అరెస్టు చేశారు

## "నన్ను సస్పెండ్ చేయడం అన్యాయం"

### బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుడికి శ్రీ అతీశ్ ఘోష్ సమాధానం

కలకత్తా, ఫిబ్రవరి 7 — ప్రదేశ్ కాంగ్రెసు నుంచి తనను సస్పెండ్ చేయడం "అక్రమం, అన్యాయం" అని పశ్చిమ బెంగాల్ తిరుగుబాటు కాంగ్రెసువాదుల నాయకుడు శ్రీ అతీశ్ ఘోష్ నిన్న ఇక్కడ చెప్పారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి అయినను పార్టీ క్రమశిక్షణా సంఘం మంచిపనులకు గత అదివారంనాడు పార్టీ నుంచి సస్పెండ్ చేసినది.

డాక్టరు సుందరీ ప్రసాద్ బేనర్జీ శ్రీ అతీశ్ ఘోష్ ఈ క్రింది సమాధానం సంపాదించారు:

"కాంగ్రెసుప్రతిపక్షం భంగపరచడం నేను ప్రవర్తించలేదు. క్రమశిక్షణకు భంగకరంగా కూడా నేను వ్యవహరించలేదు కాంగ్రెసు కార్యక్రమానికి వ్యతిరేకంగా నేను ప్రచారం చేయలేదు

"ఢిల్లీ వెళ్ళి కాంగ్రెసు అధ్యక్షవర్గాలకి రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గురించి వాస్తవ విషయాలను తెలియజేయడానికి నిర్ణయించుకొన్నాను."

## సేట్ బ్యాంకిసిబ్బంది సాంస్కృతిక కోత్సవాలు

### తాడేపల్లిగూడెంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 7 — స్థానిక స్టేట్ బ్యాంకు సిబ్బంది బ్యాంకు సామూహిక కోత్సవాలు, అటల పోటీలు జరిగాయి. సిబ్బంది శ్రీ కె రవి రచించిన "ఆర్థిక" నాటికను ప్రదర్శించారు.

నటకు ప్రభుత్వం కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు వండూరి వెంకట రామకృష్ణ మాధుర్య అధ్యక్షత వహించారు. సభలో మేయర్ ఎంవీఎస్ అధ్యక్షులు శ్రీ కుమ్మంచిలి సత్యనారాయణ మూర్తి, స్థానిక మున్సిపాలిటీ కార్యదర్శి శ్రీ పి.హెచ్. సత్యనారాయణ సింగ్, బ్యాంకు ఏజంటు శ్రీ ఎం. బ్రహ్మలింగం, శ్రీ ఎం. సాలమన్ రాజ్ ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టరు రామకృష్ణమాధ్యా అటల పోటీలలో పాల్గొన్న పర్యవేక్షకులు శ్రీ ఏ బ్రహ్మాలి గం. ఎస్. ఎస్. మూర్తి ఎం పి. శేషగిరిరావు, కె రవి జిల్లా వారికి విభిన్న ప్రదర్శనలలో పాల్గొన్న పర్యవేక్షకులు శ్రీ పి. శేర్మ, కె. పి. ఆంజనేయులు, ఆర్ ఎల్ ఆర్. పి. ప్రసాదరావు, తదితరులకు బహుమతులు ఎందారు. నాటక రచయిత ఎటులు శ్రీ కె రవికి ప్రత్యేక బహుమతి ఇచ్చారు

## స్వాములవారికి పౌర సన్మానం

గుంటూరు, ఫిబ్రవరి 7— శ్రీ అభేదానంద స్వామికి ఇటీవల ఇక్కడి పౌర సన్మానం జరిగినది. కానీ పిల

# వాకాడులో విద్యాసంస్థల ప్రగతికి తగు దోహదం

## తమ సన్మానోత్సవంలో ఆనం సంజీవరెడ్డి, నెదురుమిల్లి బాలకృష్ణారెడ్డిగార్ల వాగ్దానం

(ఆంధ్రజ్యోతి విలేకరి) గూడూరు ఫిబ్రవరి 7—

వాకాడులోని విద్యా సంస్థల ప్రగతికి తమ దోహదం వుండగలదని మొన్న అక్కడ జరిగిన సన్మాన సభలో కొత్తగా ఎన్నికయిన శాసనసభ్యులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, విద్యాసంస్థల వ్యవస్థాపకులు శ్రీ నెదురుమిల్లి బాలకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.

ఆంధ్ర శాసనసభకు రాపూరు నియోజక వర్గంనుంచి పోటీలేకుండా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ ఆనం సంజీవరెడ్డికి సన్మానం విద్యాసంస్థల వ్యవస్థాపకులు దీనబంధు శ్రీ నెదురుమల్లి రామకృష్ణారెడ్డి 54 వ జన్మదినోత్సవం విద్యానగరిలో ఎన్. బి. కె. ఆర్. సైన్సు, ఆర్టు కళాశాల, శ్రీ భీమేశ్వర ప్రాథమిక విద్య కళాశాల, తదితర అనుబంధ సంస్థలవారు విద్యానగర్ ప్రాంగణంలో జరిపారు.

శ్రీ నెదురుమల్లి బాలకృష్ణారెడ్డిని కళాశాల అధ్యాపకులు పలు పరిషత్తుల వారు "తులాభి" నిర్వహించి సన్మానించారు

వరదయ్యపాళెం, నెల్లూరు జిలా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎల్లమంద్రి పంచదేశరెడ్డి విద్యానగర్ బ్రాంచి పోస్టాఫీసుకు ప్రారంభోత్సవం చేశారు.

ప్రిన్సిపాల్ డాక్టరు కె. వి. కృష్ణయ్య మాట్లాడుతూ శ్రీ బాలకృష్ణారెడ్డి ఉన్నదోత్సవం 18 ఎకరాల సంస్థకు వెంకటగిరి, జీవితకాలం అన్నదానమని అభివర్ణించారు.

శ్రీ భీమేశ్వర ప్రాథమిక విద్యా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రీ బాలకృష్ణారెడ్డి గుణగణాలను కొనియాడారు. వారాడు విద్యాసంస్థల కార్యనిర్వాహకులు, విద్యానగరి సంస్థల కరస్పాండెంటు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి శ్రీ బాలకృష్ణారెడ్డి సేవా కార్యక్రమాలను వివరిస్తూ తమకు ఆదర్శ ప్రాయులైన శ్రీ బాల కృష్ణారెడ్డిని శక్తి గొరజాలతో సన్మానించారు.

కోట సంధాయకీ సమితి అధ్యక్షులు శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులుండ్లి మాట్లాడుతూ శ్రీ బాలకృష్ణారెడ్డి జీవిత చరిత్ర ఈ సంస్థలతో ముడిపడి వున్నదని, శ్రీ బాలకృష్ణారెడ్డి కృషి నిధారణ కేంద్రాన్ని ఎద్దాగం ప్రాంతంలో పెద్ద ఆసుపత్రిని నెలకొల్పి వ్యవసాయ కళాశాలనుకూడా స్థాపించడమే మన్నారని వెల్లడించారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి ఏకగ్రీవంగా శాసనసభకు జిల్లాలో అంతకుముందు ఎన్నికైన వైమనస్యాలు అంతరించి పోయాయని, ఇది జిల్లాకు ప్రతిష్ఠ, కాంగ్రెసుకు ఐక్యం అని, ఈ ఐక్యతలో శ్రీ ఎస్. జనార్దనరెడ్డి కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు.

శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి ఉపన్యసిస్తూ శ్రీ నెదురుమల్లి బాలకృష్ణారెడ్డి సాధించినది ఇటూ ఏమీ లేదని, అయినలో వుండే గొప్పతనం అది అని, ఈ సంస్థల అభివృద్ధికై శ్రీ బాలకృష్ణారెడ్డికి అండగా వుండి తోడ్పడుతున్న శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ పద్మనాభరెడ్డి సేవాతత్పరతలను ప్రశంసించారు.

శ్రీ ఎ. సి. వారాడుగా శ్రీ సంజీవరెడ్డి పోటీలేకుండా, శ్రీ చెంచురామానాయుడు, శ్రీ విజయరామరెడ్డి కృషితో ఎన్నికకావడం సంతోషదాయకమని, ముఖ్యమంత్రి కర్టయాన్ని పాటించి, అన్నికరాలు కలసికట్టుగా పనిచేసి జిలాలో కాంగ్రెసుకు జరంవున్నది అని దృఢంగా నమ్మానని, తొలి సన్మానసభలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా వున్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి తమకు జరిగిన సన్మానానికి ఉచితరీతిన సమాధానమిస్తూ, వారాడు విద్యానగరిలో వెలసిన విద్యా సంస్థల ద్వారా జిల్లాకు శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి చేస్తున్న సేవను పేర విద్యార్థులు పట్టి ఆయనకు వున్న అపకీర్తి ప్రశంసించారు. వారాడు సంస్థల వికాసతను, కీర్తిని ఆయన కొనియాడారు. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పంచదేశరెడ్డి తాము మానసికంగా ఎడబడలేనట, ఎడబడేందుకు కారణాలు లేవని కలసి వెళుదుమని అలగే ఎప్పుడుండు చెప్పి తమ ఏకగ్రీవ ఎన్నికకు కృషిచేసినవారికి ఆయన పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాసంస్థల సంస్థాపకులు ఎం. బాలకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యాసంస్థను ఎల్లప్పుడు సంతోషంగా వుండేందుకు అనువుగా సంస్థల శ్రేయోభివృద్ధికి కొటి రూపాయలు పెంచగలిగేటనే సంకల్పం వున్నదని విద్యానగరి ప్రాంగణాలు ఎళ్ళవిద్యాలయంగా రూపొందించడానికి కృషిచేస్తానని చెప్పారు.

ఆంగ్లోఎన్నికలు శ్రీ వై. కృష్ణమూర్తి తొలుత స్వాగతం పలుకగా గణిత శాస్త్ర అధ్యాపకులు శ్రీ ఎ. ఇ. పుల్లారావు చివరిలో వందన సమర్పణ చేశారు

## సభలు-సమావేశాలు

### మేజిస్ట్రేట్లకు అభినందనలు

విజయవాడ, ఫిబ్రవరి 7 — స్థానిక సెకండ్ క్లాస్ బెంచి కోర్టుకు గౌరవమేజిస్ట్రేట్లుగా నియమితులయిన శ్రీ నందిగం కనకసీతారామయ్యను ఇతర పట్టణాలను పదవ శేదీ సాయంత్రం 4.30 గంటలకు శాసనసభ్యులు శ్రీ మద్దిపాటి చిట్టి అధ్యక్షతన రామమోహన గ్రంథాలయంలో జరిగే సభలో అభినందిస్తారు పెక్కు మంది ప్రముఖులు ప్రసంగిస్తారు

### ఆంధ్ర లయోలా కాలేజి

విజయవాడ ఫిబ్రవరి 7 — స్థానిక ఆంధ్ర లయోలా కాలేజి హాస్టల్ డే ఉత్సవం ఫిబ్రవరి 10వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు జరుగుతుంది గుంటూరు జిలా జడ్జి శ్రీ ఎస్ పిడుగుపాడపరావు అధ్యక్షత వహిస్తారు

### ఉత్తమ విద్యార్థికి స్వర్ణపతకం

రేపల్లెలో డాక్టరు నాదెళ్ళ వెంకట కృష్ణారావుచే నిధి

రేపల్లె ఫిబ్రవరి 7— ఇక్కడి జిల్లా పరిషత్ మాలపర్సన్ హైస్కూల్ వార్షికోత్సవం పరిషత్తు చైర్మన్ శ్రీ షేడూరి నాగేశ్వరరావు అధ్యక్షతన మొన్న జరిగినది రేపల్లె మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టరు వైనేని శీతారామయ్య జండా ప్రతిష్ఠాపన జరిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బోయిరి ఆంజనేయ ప్రసాద్ నివేదికను చదివారు.

నవయుగ కవి చక్రవర్తి శ్రీ జి. కాపువకు, బ్రాహ్మణకోడూరు లోని పరిషత్తు హైస్కూలు హెడ్ మాష్టరు శ్రీ చంద్ర ప్రసిద్ధి బహుమతి గహీత శ్రీ మద్దుపూరి రామకృష్ణకు పాఠశాల తరపున సన్మానం చేశారు శ్రీ జి. వి. రాపు వయ్యా సన్మాన గుణగణాలు, వారి ప్రతిభా విశేషాలు గురించి వివరించారు డాక్టరు మైనేని శీతారామయ్య శ్రీ కొడూరి శీతారామయ్య విద్యార్థులను వుద్దేశించి ఉపన్యసించారు

డాక్టరు నాదెళ్ళ వెంకట కృష్ణారావు బహుమతి ప్రదానం జరిపి, నైతిక ప్రవర్తన క్రమశిక్షణలో ఉత్తమ విద్యార్థికి స్వర్ణపతకం ప్రతి సంవత్సరం బహూకరించడానికి మూలధనంగా రు 1,000 లను పాఠశాలకు బహూకరించారు డాక్టరు కిస్లా వెంకట సుబ్బారావు పాఠశాలకు పెద్ద గదియారాన్ని బహూకరించారు స్కూలు సంచికలో ఇంగ్లీషులో మంచి వ్యాసం వ్రాసిన బాలునకు శ్రీ కలపాల రాజయ్య భాదరు బహూకరించారు

నెలూరు : స్థానిక ప్రముఖ డాక్టరు శ్రీమతి ఎం విజయమ్మ తన తండ్రి శ్రీ మల్లెల లాజరసి తమ 75 వ యేట రెండవ తేదీన కాలధర్మం చెందారు

## "రాజకీయ చదరంగంలో పావులౌతున్న విద్యార్థులు"

### నరసరావుపేట కళాశాల వార్షికోత్సవంలో ప్రొఫెసర్ కె. సచ్చిదానందమూర్తి విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట, ఫిబ్రవరి 7—

రాజకీయ చదరంగంలో విద్యార్థులు పావులుగా మారుతున్నారని మొన్న ఇక్కడి కళాశాల వార్షికోత్సవం సభకు అధ్యక్షత వహిస్తూ గుంటూరులోని పోను గ్రాడ్యుయేట్ సెంటరు ప్రిన్సిపాల్, స్పెషల్ ఆఫీసరు ప్రొఫెసరు కొత్త సచ్చిదానందమూర్తి విమర్శించారు

శ్రీ సుబ్బరాయి, నారాయణ కళాశాల 18వ వార్షికోత్సవం శ్రీ సచ్చిదానంద మూర్తి అధ్యక్షతన జరిగినది. కళాశాల విద్యార్థినులు లలిత, శాస్త్రీయ సంగీతం గానం చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఇలింద్ర రంగనాయకులు కళాశాల నివేదిక చదువుతూ కళాశాల విద్యార్థులలో అధ్యాత్మికాసక్తిని పెంపొందించడానికై జాతీయ మూడు పాడ్రు గీతాప్రబోధ తరగతులు అను నడిపిస్తున్నట్లు చెప్పారు. కళాశాల విద్యార్థి కార్యదర్శి శ్రీ ఆర్. సత్యనారాయణమూర్తి విద్యార్థి సంఘం కార్యకలాపాల నివేదికను చదివారు.

అధ్యక్షులు శ్రీ సచ్చిదానందమూర్తి తమప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు: "మన ప్రజాపరిపాలనలో ప్రజలు ఎన్నుకొనిన సభికులే పార్లమెంటులోను, శాసన సభలలోను చట్టాలను రూపొందిస్తున్నారు. ఈ విధంగా రూపొందిన చట్టాలను గౌరవించడం అందరి కర్తవ్యం అయితే, ప్రజాస్వామ్యదేవతకి తంగకరమైన శాసనాల ఎట్ల అవమానితని తెలియజేయడానికి ప్రజలు హక్కువున్నది కాని, అ సమ్మతి పద్ధతిలో మార్గంలో తెలియజేయాలి. తర్వలు, ఏజ్ పుల్లు, అర్జీలు, కాంక్షయత ప్రదర్శనలు— ఇవి రాజ్యాంగ విరుద్ధంకా మారాయి. ఇటీవల మన దేశంలోను, రాష్ట్రం లోను ఉద్భవించిన హింసాపూరితకాండలు, అందోళనలు, అరాచకానికి దారి తీస్తున్నాయి అన్నారు. ప్రత్యేక తగులబెట్టడం వంటి ఎన్నెన్నో! శాసనాలు మారకపోగా, మనం చెలించిన పన్నుల ద్వారా జరిగిన అభివృద్ధిని మనమే చేతులారా నాశనం చేసుకుంటున్నాము దీనికి ప్రత్యక్షంగా కాని పరోక్షంగా గాని ప్రతి రాజకీయ పక్షానికి బాధ్యత లేకపోలేదు

"విద్యార్థులు జీవం చలించి కూడ క్లాసులకు హాజరు కాకుండ వున్నారంటే, వారు పొందవలసిన పరమాయి ఫలితం పొందలేక పోతున్నారన్నమాట. ఇతర విదేశాలలో విద్యార్థులకు విద్యాసదుపాయాలు ఇబ్బందిలేదు.

మనదేశంలో ఎ రాష్ట్రంకూడ స్వతంత్రంగా బ్రతకలేదు భారంతీరకుండపోతే ఎ రాష్ట్రమైన ఉండగలదు పరదేశాదుల నుంచి మనము మనం రక్షించుకోవలసినంత దేశంలో ఆర్థిక, రాజకీయ సుస్థిరత అత్యవసరం. ఈ సుస్థిరత్వానికి, సైద్ధాంతిక సాంఘికత్వాన్నుతకి ఏ భాష దోహదమిస్తుందో ఆ భాషనే అనుసంధాన భాషగా అన్నీయించవచ్చు అంగీకారం కాని, హిందీకాని తమిళంకాని, లేక తెలుగు కాని-అది ఏ భాష అయినా సరే అభ్యంతరం వుండ కూడదు ప్రతి వ్యక్తి తన మాతృభాషను ప్రేమించడం సహజమే, కాని, ఆ భాషే రాజభాష కావలెననే ఉన్మాదం మాత్రం పనికిరాదు"

శ్రీమతి జాకీదేవి పార్లమెంట్ ప్రార్థిని, విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

## గ్రామాలలో గ్రంథాలయాల పునరుద్ధరణకు పూనిక

### గుంటూరుజిల్లా సంఘం మహాసభలో కార్యకర్తలకు ప్రముఖుల విజ్ఞప్తి

### "పుస్తకాల భద్రత" కృతి ప్రదానోత్సవం కూడా

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట ఫిబ్రవరి 7—

గ్రామాలలోగల గ్రంథాలయాలు ఈ నాడు చాల శోచనీయ స్థితిలో పడి వున్నాయని, వాటి పునరుద్ధరణకు కార్యకర్తలు పూనుకోవలెనని మొన్న ఇక్కడ జరిగిన గుంటూరుజిలా గ్రంథాలయ 29వ మహాసభలో శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులు విజ్ఞప్తి చేశారు.

మహాసభ స్థానిక ఎన్ ఎస్ ఎన్ కళాశాల ఆడిటోరియం లో జరిగినది సభకు కళాశాల పాలకవర్గం ప్రెసిడెంటు శ్రీ కపిలవాయి కాళీ రామారావు అధ్యక్షత వహిస్తూ యువకులలో దేనివే అంధవాటు బాగా పెంపొందవలెనని గ్రంథపఠనం ప్రమాణం అభివృద్ధి చెందవలెనని గ్రంథాలయాలు ఎక్కువ ప్రచారం ద్వారా పౌరులకు క్రమశిక్షణ గరపవలసి వున్నదని అభిప్రాయపడారు

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇలింద్ర రంగనాయకులు ప్రారంభోపన్యాసం చేస్తూ నైతిక జీవనధ్యానం ప్రజలలో నింపి పోకుండా తమ సాహిత్యాన్ని పాఠకులకు అందింపడంద్వారా కృషిచేయవలసిన బాధ్యత గ్రంథాలయాలకు వున్నదని నొక్కి అభివృద్ధి చెందవలెనంటే మంచి పుస్తకాల అవసరం ఎంతైనవున్నదని అన్నారు.

జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు ఉపన్యసిస్తూ గ్రంథాలయ పఠనాలకు జిల్లా లైబ్రరీ అధికారులకు మధ్య మంచి సహకారం వుండవలెనన్నారు. సభ్యాంధ్ర జ్యుబిలియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజలలో చైతన్య పేరణకు ఉపకరింపవలెనని, సాంస్కృతికంగా ప్రజలలో మనోధైర్యాలను తీర్చిదిద్దవలెనని అన్నారు.

జిల్లా గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుడిపాడ చెల్లారావు గ్రంథ పఠనాలు పాఠకులకు అవసరమైన సాహిత్యాన్ని నిష్పక్షపాతంగలిగి వుండవలెనని, వ్యక్తుల పేరాదృష్టితో కాదు ఏది చేయవలెనని చెప్పారు. నరసరావుపేట తాలూకా గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ యస్సం వెంకటనరసిరెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం సంఘపక్షం సమర్పణం చేశారు. స్థానిక జి. ఎస్. ఎల్. ఎన్ ప్రాంతి లైబ్రరియన్ శ్రీ అళ్ళ రామయ్య సంగీతాలు పాడారు.

మధ్యాహ్నం గ్రంథాలయ ప్రతినిధుల సమావేశం శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో నరసరావుపేట ఎడ్యుకేషనల్ సమితి అధ్యక్షులు శ్రీ డి. కృష్ణారెడ్డి అయినవోలు జనాభాగం గ్రామాలలో జిల్లా ఎల్. ఎల్. ఏ వారు ప్రాంతి గ్రంథాలయాలను, చిన్న గ్రామాలలో మాక్ డిపాజిట్లు సెంటర్లను స్థాపించవలెనని కోరారు. కాసన పత్యులు శ్రీ వానిశాల గోపాలకృష్ణయ్య తమ ఉపన్యాసంలో యువ కార్యకర్తలు గ్రామాలలో విరివిగా గ్రంథాలయ ప్రచారం చేయవలెనన్నారు.

గుంటూరుజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు, జిల్లా ఎల్. ఎల్. ఏ సభ్యులు శ్రీ మద్దా ఆంజనేయులు జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ త్రివరమల్లు లక్ష్మయ్యగుప్త, శ్రీయుతులు గరికపాటి రామారావు, చిర్రపూరు నాగభూషణరావాద్యులు, ముత్తనపల్లి వెంకటేశ్వర్లు, యక్కల పర్వేశ్వరరావు, ఉచితులు తుర్పలలో పాల్గొన్నారు.

ప్రముఖులు, అక్షర సాహిత్యం పట్టగల విద్యార్థి చదువుకొని అనుభవ జరపవలెనని తీర్మానించారు.

ఈ మహాసభల సందర్భంగా శ్రీ ముద్దా ఆంజనేయులు అధ్యక్షతన గ్రంథాలయోద్యమంలో మూడు దశాబ్దాలకు పైగా గణనీయమైన సేవలు చేసినందులకు పురస్కారసంఘం మాజీ లైబ్రేరియన్ శ్రీ కాదిబోయిన మల్లయ్య, సామాజిక అర్థశాస్త్ర బాలమిత్ర గ్రంథాలయం గౌరవ కార్యదర్శి శ్రీ పిడ్డాల జగన్నాథం, "గ్రామరాజ్యం ఎట్లా" సంపాదకులు శ్రీ కనుపర్తి వెంకటేశ్వరశర్మ శ్రీ వి. స్వామినాయుడు గార్లకు సన్మానాలు చేశారు సన్మానం సేవా పరిధిని బట్టయినాడు గ్రంథాలయశాస్త్ర శిక్షణాలయ ప్రిన్సిపాల్ శ్రీ వెలగా వెంకటప్పయ్య. శ్రీ పల్లి కార్జునుడు తదితరులు పరిచయం చేశారు

### ప్రతిభావంతుడు

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు అతిథ్యమిచ్చారు. బి. ఎల్. ఎస్ కర్మ అల్పాహార విందు చేశారు

### కృతి సమర్పణ

ఈ మహాసభల సందర్భంగా శ్రీ వెలగా వెంకటప్పయ్య కూడు వ్రాసిన "పుస్తకాల భద్రత" అనే గ్రంథాన్ని శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావుకు అంకితం ఇచ్చారు. సభకు గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీ త్రివరమల్లు లక్ష్మయ్యగుప్త, శ్రీ అళ్ళ రామయ్య కృతికర్త, కృతికర్త ఇరువురు గ్రంథాలయోద్యమంలో చేస్తున్న కృషిని ప్రశంసించారు.

శ్రీ వెలగా వెంకటప్పయ్య మాట్లాడుతూ "పుస్తకాల భద్రత" రచనకు బాల సరిశోధన జరిగినదని చెప్పి, తమ గ్రంథాలకి సరియగు వాక్యాలు వ్రాసిన ఆంధ్రజ్యోతి సంపాదకులు, రాజ్యసభ సభ్యులు శ్రీ వర్ల వెంకటేశ్వరరావుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు ఉచితరీతిన సమాధానమిచ్చారు.

## విశాఖలో చిల్లర వర్తకుల సంఘం

### నూతన కార్యవర్గం ఎన్నిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 7 — స్థానిక కొత్తపేట మార్కెట్టు చిల్లర వర్తకసంఘం ఆరవ వార్షికోత్సవం మొన్న మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎస్. రాజు అధ్యక్షతన జరిగినది సంఘం స్థానాలను శ్రీ కర్రి అప్పారావు సభను ప్రారంభించారు, కాసనపత్యులు శ్రీ పోతిన సన్యాసిరావు, కాసనమండలి సభ్యులు శ్రీ నిమ్మల భోమయాజులు, శ్రీయుతులు కె. బలరాము, పైలాడ పైడితల్లినాయుడు, పైదాన అప్పిరాజు, గుడివాడ వెంకటరమణ సంఘం సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ గొట్టిపల్లి పైడిరావు అధ్యక్షులుగా ఈ కింది నూతన కార్యవాహక వర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు: శ్రీ టి. వి. రమణమూర్తి, గౌరవ ప్రధాన కార్యదర్శి: శ్రీ కొణతాల జగ్గారావు, సహాయ కార్యదర్శి: శ్రీ తాడిగడం ముత్యాలనాయుడు, కోశాధికారి: శ్రీ తేలు దేవరాజు

ఈ సంఘం అభివృద్ధికి విశేషకృషి సల్పి ఇటీవల కీర్తిశేషులయిన శ్రీ డి. వి. నాయుడు స్మృతిగా వీరు సంతాపం వెలిబుచ్చి, ఆయన కుటుంబానికి అయిదు వందల రూపాయల నష్టాన్ని ఇచ్చారు

విశాఖలో ఈ సంఘం ప్రజల సమస్యలను పత్రుల దృష్టికి తీసుకొస్తూ వస్తున్నది. ఈ సంఘానికి అనుబంధంగా సంఘపతి సంఘాన్ని కూడా వీరు విజయవంతంగా నిర్వహిస్తున్నారు

మార్కెట్టులోకి వచ్చే కొనుగోలుదారు జేబుదొంగలకు గురికాకుండ సుమారు 40 మంది జేబుదొంగలను పట్టుకొని మార్కెట్టు ఆవరణంలో దొంగతనాలు జరగకుండా వీరు తగు చర్యలు తీసుకున్నారు.

### టీచర్స్ గిల్డు ఎన్నికలు

పత్తేనపల్లి ఫిబ్రవరి 7 — టీచర్స్ గిల్డు ఎన్నికలు మొన్న ఇక్కడి శ్రీకరభయ్యగుప్త హిందు హైస్కూలు జరిగాయి శ్రీ కరభయ్యగుప్త హిందు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు మద్ది అదినారాయణ తాలూకాగిల్డు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు, శ్రీ వి. శీతారామిరెడ్డి వైస్ ప్రెసిడెంటు శ్రీ ఎ. డి. శైలమల్లికార్జునరావు సెక్రటరీ, శ్రీ ఎస్ వెంకటప్పయ్య జాయింటు సెక్రటరీగా ఎన్నికయారు.

ఈ సందర్భంగా గురుతాల తాలూకా పిల్లల హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ బత్తుల వేమారెడ్డి రాసిన్న ఉపాధ్యాయ వియోజకవర్గానికి కొన్నిలు పత్యుగా తాము పోటీ చేస్తున్నామని, తమను అందరు బలపరచి గెలిపించవలెనని విజ్ఞప్తి చేశారు

## శ్రీ పీసపాటి నరసింహమూర్తికి కనకాభిషేకం

### ఆయన నటనా వైదుష్యానికి తెనాలిలో ప్రముఖుల ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి ఫిబ్రవరి 7— 'అభినవ భారత కృష్ణ' శ్రీ పీసపాటి నరసింహమూర్తికి తెనాలిలో మొన్న సన్మానం జరిగినది సభకు శ్రీ జమ్ములమడక మాధవరావు మాతృ అధ్యక్షత వహించారు సన్మాన సంఘ అధ్యక్షులు శ్రీ గంటి గోపాలం స్వాగతం ఎలికారు.

శ్రీ ద్రవుపాటిపల్లి వీరరాఘవస్వామి సభను ప్రారంభిస్తూ, పీసపాటి నరసింహమూర్తిని సన్మానించడం అభినందనీయమని, ఒక నటశేఖరుని సన్మానించడమంటే నాట్యకళా పరిస్థితిని సన్మానించడమే అని, మనలో నిరహంకారతను సహృదయతను ఉత్తేజపరచుకోవడమని అన్నారు

శ్రీ మాధవరావు తిర్మ ఉపన్యసిస్తూ శ్రీ నరసింహమూర్తి తమ విద్యను శిష్యులకు సంక్రమింప చేయవలెనని, అనుభవాలను గ్రంథస్థం చేయవలెనని, సర్వాంతర్యామి అయిన పరమాత్మ ఇచ్చిన వరాలను సంవాదించవలెనని అభిప్రాయపడారు

శ్రీ నరసింహమూర్తికి సభలో కనకాభిషేకం జరిగింది

ఎడ్మిన్ శ్రీ స్థానం నరసింహారావు ప్రసంగిస్తూ చూపులలో, ఊపులలో, కనుతిప్పులలో భావం కృష్టుని వ్యక్తిత్వం కనిపించవలెనని, అది నరసింహమూర్తిలో చూచి అనందించామని అన్నారు

శ్రీ నరసింహమూర్తికి, ఆయన పురోభివృద్ధిని కోరుతూ అభిప్రదిస్తూ గడపెం దేర్చిన తొడిగి మూడు వస్త్రాలను అర్పించి ఘనంతరపున శ్రీ స్థానం నరసింహారావు సహకరించారు.

సన్మాన సంఘం తరపున శ్రీ బూరుల గోపాల కృష్ణమూర్తి సన్మాన పత్రాన్ని నరసింహమూర్తికి సమర్పించారు, పద్మిణ కళాకారుల సంఘం, ఆంధ్ర ఆర్టిస్టు అసోసియేషన్ తాలూకా హయ్యర్ సెకండరీ స్కూలు డ్రమెటిక్ అసోసియేషన్, ఉపాధ్యాయ బృందం, ఎం. డి. ఎహెడ్ అభినవ కళాసంఘం, శ్రీ వెంకటేశ్వర నాట్య మండలి, సినీ కళాసమితి, శ్రీ వాణి ప్రెస్, పూర్ణశ్రీ నాట్యమండలి హోటల్ మర్చంట్సు అసోసియేషన్ తరపున సన్మాన పత్రాలను, పూలమాలలను సమర్పించారు. శ్రీ అన్నదానం శివరామమూర్తి ఇంగ్లీషు పద్యాలలో ప్రశంసాపత్రం చదివి సమర్పించారు.

"తెలుగు లెంక" శ్రీ తుమ్మల సీతారామమూర్తి మాట్లాడుతూ నరసింహమూర్తి కృష్ణపాత్ర అభినయకంటె మిన్న అయినదని, ప్రాచీనసంస్కృతిని తీర్థం చేసుకొన్న మహామనీషి కనుక ఇంత ప్రజ్ఞను ఆయన సంపాదించారని అన్నారు.

సుప్రసిద్ధనటులు శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు శ్రీ నరసింహమూర్తి జీవితవిశేషాలను వర్ణించి వర్ణించి చెప్పి, ఆయనను ఆశీర్వదించారు.

పట్టణ కళాకారుల సంఘం అధ్యక్షులు శ్రీ రాపాటి అంజనేయులు ప్రసంగిస్తూ

(మిగతా 8 వ కాలంలో)

# క్రీడాభిరామం

## న్యూజిలాండులో ఇండియా మొదటి క్రికెట్ పోటీ డ్రా

### భారత జట్టుచే రెండవ ఇన్నింగ్సులో ఏడు వికెట్ల నష్టానికి 264 పరుగులు

హోమిల్టన్ ఫిబ్రవరి 7—

ఇక్కడ భారత న్యూజిలాండ్ ప్రెసిడెంట్ XI జట్టుల మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీ డ్రాతో ముగిసింది.

అట పూర్తి అయ్యేసరికి ఇండియా రెండవ ఇన్నింగ్సులో అట ముగిసేసరికి ఏడు వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది.

అది స్కోరు: ప్రెసిడెంట్ XI మొదటి ఇన్నింగ్స్ 202 రెండవ ఇన్నింగ్స్ ఆరు వికెట్ నష్టానికి 282 పరుగులు చేసి డిక్లేర్ పరాయి ఇండియా మొదటి ఇన్నింగ్స్ 105 రెండవ ఇన్నింగ్స్ ఏడు వికెట్ల నష్టానికి 264 పరుగులు

### లంచ్ వరామానికి 101 పరుగులు

హామిల్టన్ ఫిబ్రవరి 7— ఇండియా, న్యూజిలాండ్ ప్రెసిడెంట్ XI జట్టులమధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీ నేడు మూడవ రోజు పోటీలో రెండవ ఇన్నింగ్సులో ఇండియా భోజన విరామ సమయానికి రెండు వికెట్లనష్టానికి 101 పరుగులు చేసింది.

ఈ పోటీలో ఇండియా గెలవా లంటే 330 పరుగులు చేయవలసి వున్నది.

ఇదివరకు ఉదయం స్కోరుకు వరుసగా ఇంజనీర్, ఎటోడీ సదాలు ప్రధాన బాధ్యులు.

ఇంజనీర్ 33పరుగులు చేసి బౌల్డయ్యాడు ఆయన 45 నిమిషాలలో ఈ స్కోరు సాధించాడు.

అయితే అంతకు మరొక ఓపెనింగ్ బ్యాట్సుమన్ వర్జేయి ప్రతిభావంతంగా ఆడలేదు. ఆయన పది పరుగులకు బాల్ అటన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

వర్జేయి 70 నిమిషాలలో పది పరుగులు చేశాడు వర్జేయి అజేయుడుగా నిల్చాడు భారత జట్టు 64 పరుగులు చేసింది.

ఎటోడీ మూర్తి బ్యాటింగ్‌లో ఇండియా స్కోరు గణనీయంగా పెరిగింది.

భోజన విరామ సమయానికి ఇండియా రెండు వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసింది. న్యూజిలాండ్ జట్టులో పటన్ రెండు వికెట్లు పడ్డారు.

రంజీట్రోఫీ ఫైనల్స్:

### మద్రాసు జట్టులో కృపాల్‌కు స్థానం

మద్రాసు, ఫిబ్రవరి 7— బొంబాయిలో 16 నుంచి 20 వ తేదీ వరకు జరగనున్న రంజీ ట్రోఫీ ఫైనల్స్‌లో పాల్గొనే మద్రాసు జట్టులో కృపాల్‌సింగుకు కూడా చోటు కల్పించారు.

ఈ జట్టుకు వెలిగల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు

ఈ జట్టులో ఇంకా ఈ క్రింది వారు వున్నారు: ఎస్. వెంకటరాఘవన్, వి. వి. కుమార్, ఎం. డాల్ కె. బాలాజీరావు, కె. ఆర్. రంగగోపాల్, సయీద్ హుస్సేన్, ఎజి. ఎస్. సుందరేశ్వర్, ఎజి. మిల్టాంగ్, ఎ. కె. భాస్కర్, జి. థామస్, ఆర్. ప్రభాకర్, ఎం. ఆర్. ద్రవిడ్, ఎ. రంగస్వామి

ఈ జట్టుకు మద్రాసు క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. విట్టాల్ రామన్ మేనేజర్‌గా వుంటారు

ఈ జట్టు ఫిబ్రవరి 13వ తేదీన బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరుతుంది.

రంజీ ట్రోఫీ చాంపియన్‌షిప్ పోటీలకు మద్రాసుచెరడంఇదివాలవసారి 1954-55లో మద్రాసుజట్టు రంజీ ట్రోఫీ చాంపియన్ షిప్ సాధించింది

### గుంటూరులో హోటల్ యజమానుల సంఘం

గుంటూరు ఫిబ్రవరి 7— ఇటీవల ఇక్కడి ఆర్యభవన్ బిల్డింగ్స్‌లో శ్రీ వి. రామకృష్ణారావు అధ్యక్షతన పట్టణ హోటల్ యజమానులు సమావేశమై కొత్తగా టౌన్ హోటల్ ప్రొప్రయిటర్స్ అసోసియేషన్ ను ఏర్పరచి, ఈ కిందివారిని ఏకగ్రీవంగా కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు:

పెసిడెంటు: శ్రీ దొడ్డి సుబ్బారావు, వైస్-పెసిడెంట్సు: శ్రీ ఎ రామచంద్రరావు, శ్రీ ఎస్. రామస్వామి సెక్రటరీ: శ్రీ జి. సోంబయ్య జాయిం

# ఉపాధ్యాయుల సత్యాగ్రహం

శ్రీకాకుళం ఫిబ్రవరి 7—తమకు గత కొంతకాలంగా పెండింగులో ఉన్నవి అందరం కేవలమే కారణంగా, ప్రభుత్వం పైకి తమ అభ్యర్థనలు, వాదనలు, విన్నవము వ్యక్తం చేయడానికి జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం ఆధ్వర్యాన ఇక్కడి జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ఒకటవ తేదీనుండి అనిశ్చితంగా జరుగుతున్న నిరాహార దీక్షను ఉపాధ్యాయులు కొనసాగిస్తున్నారు.

నేటికి ఏడు జిల్లాల ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలు 24 గంటల నిరాహారదీక్షను వహించారు. 29వ తేదీవరకు వీరు తమ సత్యాగ్రహాన్ని కొనసాగించగలరు.

కేరళలో మొత్తం 18 శాతం సంక్షేమ కేంద్రాలలో ఎనిమిదింటికి శాంతి పరిక్షేమ సత్రకాలుగా మార్చనున్నట్లు తెలుపు కేంద్రం వార

# బెంగాల్ ప్రభుత్వంపై హైకోర్టు తీర్పు

## వ్యాఖ్యానించడానికి స్పీకర్ నిరాకరణ

కలకత్తా, ఫిబ్రవరి 7— డాక్టర్ పి. సి. ఘోష్ మంత్రివర్గం రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడినట్లుగా కలకత్తా హైకోర్టు నిచ్చు యిచ్చిన తీర్పుపై వెంటనే వ్యాఖ్యానించడానికి అసెంబ్లీ స్పీకర్ నిరాకరించారు.

డాక్టర్ పి. సి. ఘోష్ మంత్రివర్గం "అక్రమంగా" నియమించబడిందని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

# రాజోలులో కాలేజీ స్థాపనకు నిర్ణయం—శ్రీ బి.వి.ఎస్.ఎన్. మూర్తిచే లక్ష వాగ్దానం

(ఆంధ్రజ్యోతి విలేకరి) రాజోలు ఫిబ్రవరి 7—

రాజోలులో కాలేజి స్థాపనకు తమ కుటుంబం తరపున లక్ష రూపాలను విరాళం ఇస్తామని మొన్న ఇక్కడ జరిగిన సభలో పాత గన్నవరం సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ల వెంకట సత్యనారాయణమూర్తి వాగ్దానం చేశారు.

రాజోలులో కాలేజిని స్థాపించడానికి నిర్ణయించినట్లు మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు సభలో ప్రకటించి, రాజోలు కమిటీవారు పదికరాల స్థలాన్ని రాజోలు కాలేజి నిర్మాణానికి ఇవ్వగలరన్నారు.

భాషాసమస్య ద్వారా జరిపే దౌర్జన్య కాండతో సరిష్కారం కాదని ప్రభుత్వాలు సరిష్కరించదలచిన ఈ జటిల సమస్యను రాజకీయ ప్రయోజనాలను సాధించుకొనడానికి విద్యార్థులను ముందుకు త్రోసే రాజకీయవాదులు దేశంలో అయిలదేశాలు. కాగా, నిద్రలు తలితండ్రులు వినోదం చూస్తూ మిన్నకుండరాదని, విద్యార్థులను అదుపులో పెట్టడం అవసరమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఇక్కడి రవి పికరు పాలెంలో జరిగిన కాలేజి సమితుల అధ్యక్షులు వర్తులు కాలేజి కమిటీ నమూనా సభలో పాల్గొన్నారు.

కాలేజిని త్వరలో జిల్లా స్థాయిలో రాజోలులో ప్రారంభించడానికి విరివిగా విరాళాలు ఇవ్వవలసినదిగా మంత్రి ప్రజలనుకోరుతూ కనీసం పది లక్షల రూపాయలు త్వరలోనే వసూలు కావలెనన్నారు.

కమిటీ అధ్యక్షులు శ్రీ మంగెన సత్యనారాయణమూర్తి సమితి అధ్యక్షులు శ్రీ వేణుగోపాలం పర్వలో పాల్గొన్నారు. కమిటీ కార్యదర్శి శ్రీ బొన్నాడి హనుమంతరావు గవర్నమెంటు వకీలు శ్రీ వెంకటరాం కొమేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి శ్రీ రామలింగరాజు పి. పాత రంలో శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. మేనేజింగ్ ట్రస్టీలు శ్రీ కస్తూరి సూర్యసుందరరావు శ్రీ పెద్దిట్ల సూర్యనారాయణ ప్రభృతులు స్వాగతమిచ్చారు. సభకు శ్రీ పైనాల గణేశ్వరరావు అధ్యక్షత వహించారు. దేవస్థానం తరపున మేనేజింగ్ ట్రస్టీ వందాయతీ పర్సంట్ మతి వి. సావిత్రి స్వాగతవచనం చదివారు. సభలో శ్రీ నడూరి శ్రీనివాసరావు, శ్రీ మంగెన సత్యనారాయణ ప్రసంగించారు.